నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | డిసెంబర్ 30, 2023 | www.navatelangana.com

అమ్మవారిని దర్శించుకున్న నోడల్ అధికారి వాకాటి కరుణ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ ప్రజా పాలన వరంగల్ ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి సీనియర్ అధికారి వాకాటి కరుణ శుక్రవారం సందర్శించారు. ఆలయనికి విచ్చేసిన వాకాటి కరుణ దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో వాకాటి కరుణ వెంట వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజి వాకేడి, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఏఐసీసీ కార్యదర్శి కె.శ్రీనివాస్‌కృష్ణన్, గోపాల నవీన్‌రాజ్, చిట్టిమల్ల రమేష్ బాబు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని అనంతారంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామీ వారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆధ్యాత్మిక చింతనతో మనస్సు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తౌటి దేవేందర్, ఈవో యువరాజు, తిరుపతి, సుధాకర్, రవి, గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్, ఉప సర్పంచ్ సూర అశోక్, ఎంపిటిసి సూర రమేష్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగు కుమార్, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ఇంటి వద్దకే సేవలు : దొంతి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ఇంటి వద్దకే సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చిన్న గురిజాల గ్రామం, భాంజీపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన హాభయ హస్తం ఆరుగ్యారెంటీ పథకాల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేసి అర్హులైన వారిందరికి ఇంటింటా సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వైద్య బీమాఅమలు చేశారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు ధరఖాస్తులను స్వీకరించే క్రమంలో ఫారంలో పూర్తిసమాచారం పేర్కొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సునిల్‌కుమార్, తదితర సర్పంచ్, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు. మండలంలోని రామవరంలో ప్రజా పాలనలో సర్పంచ్ కొడారి రవి, పంచాయతీ కార్యదర్శి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ప్రాంతంనుండైనా దరఖాస్తులు సమర్పించవచ్చు

- **బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**

నవతెలంగాణ-వరంగల్

బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌ల నుండి ఏ ప్రాం తం నుండైనా దరఖాస్తులు స మర్పించవచ్చు నని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగం గా బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో ఏర్పా టు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో తగినన్ని దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందవద్దని, వచ్చేనెల 6 వరకు కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, రేషన్ కార్డు లేనివా రు, ఆధార్ కార్డు ద్వారా బ్లాక్, వైట్ జిరాక్స్ దరఖా స్తు ద్వారా కూడా సూచించిన పూర్తి సమాచారం అందించి సమర్పించవచ్చునని, దరఖాస్తుదారులకు ఏమైనా అనుమానాలు ఉంటే దరఖాస్తులు స్వీకరణ కౌంటర్ల వద్ద అధికారులు సిబ్బంది నివృత్తి చేయడంతో పాటు దరఖాస్తు పూరించడంలో సహకరిస్తారనివారి సేవలు వినియోగించుకోవా లని, దరఖాస్తులో చాలా అంశాలు ట్రిక్‌మార్క్ ద్వారా సూచిస్తే సరిపోతుందని, దరఖాస్తులో పేర్కొన్న కొన్ని అంశాలకు మాత్రమే వాస్తవ సమాచారం అందజేస్తే సరిపోతుంన్నారు.

ఎలాంటి వదంతులను నమ్మకుండా, స్వేచ్ఛగా, నిర్భయంగా దరఖాస్తుదారులు కౌంటర్లలో వారి దరఖాస్తులను సమర్పించాలని ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలను కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

- **వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు**



నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మండలంలోని బండౌతాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు సందర్శించారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని బండౌతాపురం, అంబేద్కర్ నగర్, రెడ్డిపాలెం గ్రామంలో అభయహస్తం 6 గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో రెండు హామీలైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ బస్సు సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు పథకం అమలు చేయడం జరిగినదని అన్నారు. 6 గ్యారంటీలలో మిగిలినవి అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ప్రాథమికంగా సమాచారాన్ని అధికారులు సేకరించడం జరుగుతుందని అంచలంచలుగా 100రోజుల్లో ప్రారంభించి అమలు చేసి తీరుతామని అన్నారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తూ సంతకం చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమం, అభివద్ధికి కట్టుబడి ఉందన్నారు.

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికా రులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి,ఎంపీటీసీ మరుపట్ల సురేష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కల్పన, ఆర్ఐ కష్ణస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బలిని దశరథం, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులునాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలపై రాజకీయ పార్టీల నజర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు పార్టీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఎక్కువ మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ నేతలంతా పార్లమెంటు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పార్టీ టికెట్‌దక్కని పలువురు నేతలు ఇప్పటికే ఢిల్లీస్థాయిలోనూ వారి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మంత్రులను పార్లమెంటు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలుగా నియమించి పార్టీగెలుపును సవాల్‌గా తీసుకుంది. టిఆర్ఎస్ పార్టీ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా ఏర్పడ్డ నేపథ్యంలో జాతీయస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించినా, రాష్ట్రంలో తాజా ఓటమి నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయాయి. శాసనసభ ఎన్నికలకు ముందు మహారాష్ట్రలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు స్తబ్ధుగా వుంది. దేశ రాజకీయాల్లో సత్తా చాటుతామని ప్రకటించి, తాజా ఓటమితో ఆ ఓటమిని జీర్ణించుకోలేని పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులున్నాయి. ఇదిలావుంటే ఇప్పటికే బిజెపి అగ్రనేత, కేంద్రహోంమంత్రి అమిత్ షా పార్లమెంటు ఎన్నికలపై దిశా నిర్దేశం చేయడంతో ఆ పార్టీ ఎన్నికలకు సన్నద్ధమవుతుంది.

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ వారితో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో పోటీ తీవ్రతరమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ (ఎస్సీ), మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి.

రెండు నియోజకవర్గాలు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్‌డ్ కావడంతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నేతలు పార్టీ టికెట్‌ల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కాంగ్రెస్‌లో పోటాపోటీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి వరంగల్‌లో రెండు పార్లమెంటు నియోజకవ ర్గాలుండగా, ఇందులో వరంగల్ (ఎస్సీ) లోక్‌సభ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో పేర్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఈ నియోజకవర్గం నుండి మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, దొమ్మాటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, అద్దంకి దయాకర్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ తుంగతుర్తి నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించి భంపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో 'అద్దంకి' పేరు వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ విషయంలో ప్రధానంగా వినిపిస్తుంది. ఇందుకు 'అద్దంకి' సిద్ధంగా వున్నారా ? లేదా? అన్న సందేహాలున్నాయి. ఎమ్మెల్సీ పదవినిచ్చి 'అద్దంకి'ని మంత్రివర్గంలో తీసుకుంటారన్న ప్రచారం కూడా పార్టీవర్గాల్లో వుంది. ఇదిలావుంటే గత పార్లమెంటు ఎన్నికలకు ముందు మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య కోడలు, తన ఇద్దరు కూతుళ్లతో ఆత్మాహత్య చేసుకోవడంతో గత ఎన్నికల్లో ఆయనకుపార్టీ నిరాకరించి, చివరి నిమిషంలో పార్టీ టికెట్‌ను మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణకు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో 'సర్వే'ఓడిపోయిన విషయం విదితమే. పోలీసు అధికారిగా పనిచేసిన దొమ్మాటి సాంబయ్య ఉద్యోగానికి రాజీనామా చేసి టిడిపిలో చేరి రాజకీయ ఆరంగేట్రం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆయన పేరు ప్రధానంగా వినిపిస్తుంది. 'దొమ్మాటి' ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డారు. గతంలో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో 'దొమ్మాటి' పేరు ప్రధానంగా వినిపిస్తుంది. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించిన నమిండ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డారు. దీంతో 'నమిండ్ల' ఎంపి టికెట్‌ను ఆశిస్తున్నారు. ప్రధానంగా మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, దొమ్మాటి సాంబయ్యల మధ్యే పోటీ వున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

- **కాంగ్రెస్ పార్టీలో జోష్**

ఇదిలావుంటే మహబూబాబాద్ (ఎస్టీ) లోక్‌సభ నియోజకవర్గం నుండి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బెల్లయ్యనాయక్‌ల మధ్య ప్రధానంగా పోటీవుంది. బలరాంనాయక్ ఇటీవల శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డారు. ఇదే నియోజకవర్గంతోపాటు డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌ను బెల్లయ్యనాయక్ ఆశించిన పార్టీ నాయకత్వం ఇవ్వలేదు.

బిఆర్ఎస్‌లో స్తబ్ధత

శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయి రాష్ట్రంలో అధికారం కోల్పోయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో స్తబ్ధత నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం 2 నియోజకవర్గాల్లో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. దీంతో పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీలో జోష్‌కనిపించడం లేదు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో కేవలం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కడియం శ్రీహరి మాత్రమే గెలిచారు. మిగిలిన 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. ప్రస్తుతం ఎంపిగా వున్న పసునూరి దయాకర్‌తోపాటు, వర్ధన్నపేటలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన అరూరి రమేష్ పేరుతోపాటు మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్లు వినిపిస్తున్నాయి. ఈసారి 'పసునూరి'కి పార్టీ టికెట్ ఇస్తుందా ? లేదా ? అన్న సందేహాలున్నాయి. బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని భావిస్తే 'పసునూరి'కి స్థానభ్రంశం తప్పకపోవచ్చు. 'అరూరి', 'తాటికొం డ' ఇద్దరూ మాదిగసామాజిక వర్గానికి చెందిన వారే కావడం తో వీరిద్దరిలో ఒకరిని రంగంలోకి దించే అవకాశం లేకపోలే దు. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపి మాలోత్‌కవితకు అవకాశం ఇచ్చే ఛాన్స్ వుంది. ఇక్కడ మాజీ ఎంపి సీతారాంనాయక్ కూడా పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. బిఆర్ఎస్‌లో పార్టీ టికెట్ విషయంలో పెద్దగా పోటీ లేక పోవడం గమనార్హం.

బిజెపిలో అయోమయం..

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపిలో అయోమయం నెలకొంది. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం మేమేనంటూ ప్రకటించి అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన బిజెపికి, పార్లమెంటు ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చి గెలవడం ఆషామాషీ కాదు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ఎక్కువ సీట్లుగెలవాలని బిజెపి అగ్రనాయకత్వం సూచించినా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు. గతంలో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి పోటీ చేసి ఓడిపోయారు. సాంబమూర్తితోపాటు ఈసారి బిజెపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంఎస్‌పి అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ పేరు వినిపిస్తుంది.

వర్ధన్నపేట నియోజకవర్గంలో బిజె పి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కొండేటి శ్రీధర్‌తోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ జి.విజయరామారావు పేర్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మందకృష్ణ మాదిగతోపాటు కొండేటి శ్రీధర్ మధ్యేనే పోటీ అధికంగా వున్నట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన హుస్సేన్ నాయక్‌కే అవకాశముంది. ఇక్కడ పోటీ లేదు. ఏదేమైనా పార్లమెంటు ఎన్నికలను ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశముంది.

పూర్తికాని పనులకు మోక్షమెప్పుడో...?

- **ఆదిలోనే ఆగిన అడ్మినిస్ట్రేటివ్ భవన పనులు**
- **ఏడేళ్లుగా సా..గుతున్న స్మార్ట్ సిటీ రోడ్లు**
- **ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**





నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధానిగా గొప్పపేరున్న వరంగల్ జిల్లాను అభివృద్ధి దిశగా తీసుకపోవాలని హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీలో అమలవుతున్న దిశగా శరవేగంగా ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు కింద నాలాల అభివద్ధి పను లు త్వరలో మొదలవుతాయని అప్పటి మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనకు వచ్చి చెప్పినప్పటికీ ఇప్పటివరకు పనులు అర్ధాంతరంగా ఆగిపోయా యని పలువురు వాపోతున్నారు. 30 ఏళ్లగా పెండింగ్లో ఉన్న పాత కాలం నాటి నాళాలను ఆధునికరణ జరుగుతుందని చెప్పినప్పటికీ ఈ ప్రాజెక్టు నగరంలో అమలుకు ఆమడ దూరంలో ఉండడం గమనర్హం.

కానరాని రూ.250 కోట్ల నిధులు ...

వరదల బీభత్సంతో వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజ్, కల్వర్టులు, పైపులైన్లు దెబ్బతిన్నాయని, అత్యవసరంగా చేపట్టవలసిన పనుల కోసం గత ప్రభుత్వం టీయూఎఫ్ ఐడీసీ ద్వారా రూ.250కోట్లు కేటాయించడం జరిగింది. కొన్ని టెండర్లు ఐనప్పటికి ఇప్పటికీ వరకు పనులు మొదలు కాలేదని, ఇది ఇలా ఉంటే ఇటీ వల భారీవర్షాల వల్ల 40 కాలనీలలోకి వరద నీరు రావడం వల్ల నాలుగు రోజులపాటు నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడిన సంఘటనలు లేక పోలేదు. నగరంలో భుకబ్జాదరులు నాళాలను కబ్జాచేయడం వల్లనే చిన్నపాటి వర్షానికే వరద నీరు ఇళ్లల్లోకి చేరిన సంఘటనలు గోచరిస్తున్నాయని, పలు కాలనీలలోని ప్రజలు వర్షం పడితే పునరా వాస కేంద్రాలలోకి వెళ్ళి తల దాచుకోవలసిన పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాశిబుగ్గ నుండి బాలాజీ నగర్ వరకు 41 గుంతలు ....

వరంగల్ కాశిబుగ్గ నుండి బాలాజీ నగర్ జంక్షన్ వరకు రోడ్డు పైన 41 గుంతలు ఏర్పడ్డాయని, ఏనుమాముల మార్కెట్‌కు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటాయి. అయినప్పటికి రోడ్డును కనీసంపట్టించుకున్న వారే లేరని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని,పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శాసనసభ ఎన్నికల ముందు హడా విడిగా గ్రేటర్‌లో శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో శిలాఫలకాలకే పరిమితమయ్యాయని సీసీ రోడ్లు ఇప్పట్లో వేస్తారో లేదో అనే అనుమానాలు లేకపోలేదు. 14 వ డివిజన్ పరిధిలో మణికంఠ కాలనీ ఒకటి నుండి 8 వీధుల వరకు అదే విధంగా ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటిక, మధుర కాలనీ లలో పలు ప్రాంతా లలో ఎలక్షన్ల ముందు సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణా ల కోసం ఒక్కొక్క వీధికి సుమారు రూ.20లక్షలతో అంచన వేసి, హడావిడిగా అప్పటి ప్రజా ప్రతి నిధులు శంకుస్థాపనలు చేసి పనులు మాత్రం ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదని, చిన్న పాటి వర్షానికి రోడ్లు బురద మయమై తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

బల్దియా రౌండప్

అసంపూర్తిగా స్మార్ట్ సిటీ రోడ్లు...

స్మార్ట్ సిటీ పథకం కింద నాలుగు రహదారులలో రోడ్లు వేస్తూ డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అగ్రిమెంట్ అయి సుమారు 7ఏళ్లు అయినప్పటికీ ఇప్పటి వరకు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. స్మార్ట్ సిటీ రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో మున్నాళ్ళ ముచ్చటగా మారిపోతున్నయని పలువురు అనుకుంటున్నారు.

గుంతలకే పరిమితమైన అడ్మినిస్ట్రేషన్ భవనం పనులు

బల్దియా ప్రధాన కార్యాలయం అవరణంలో అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు నిర్మించేం దుకు అంచనా వ్యయం రూ. 20 కోట్లతో 2021లో టెండర్ పూర్తి అయినదని, సుమారు 18 నెలల్లో పూర్తి చెయ్యవలసి ఉన్నప్పటికీ ఇప్పటికీ వరకు గుంతలు తీసి వదిలిపెట్టారని, ఇంతవరకు పనులు జరగటం లేదని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.లక్ష్మీపురాలోని ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మించేందుకు రూ.24కోట్లతో 2021లో 12 నెలల్లో పనులు పూర్తి కావాలని ఒప్పందం చేసుకొని ఇప్పటికీ సుమారు 20 నెలలైనా స్లాబ్ లకే పరిమితమై పనులు మాత్రం నత్త నడక నడుస్తున్నాయని, కనీసం ఇప్పటికైనా ప్రజా ప్రతి నిదులు,అధికారులు పట్టించుకోని పనులు వేగవంతంగా చేయాలని పలువురు అనుకుంటున్నారు.

శిలాపలకాలకే పరిమితమా : పెరుమల్ల లక్ష్మణ్, వరంగల్



గ్రేటర్ పరిధిలో రోడ్లు వేయడానికి హడావిడిగా శంకు స్థాపనలు, శిలాఫలకాలు వేసి ప్రారంభిం చారు. పనులు ముందుకు కదలక పోవడం వల్ల సాగక శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. బల్దియా అడ్మినిస్ట్రేషన్ భవనం నిర్మాణ కోసం గుంతలు తీసి పనులు చేయడం మా త్రం మరిచి పోయారు.గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా శిలాఫలకాలు కట్టి శంకు స్థాపనలు చేశారు.

కనీసం పనులు ప్రారంభంకాలేదు. ఇప్పటికైన అధికా రులు పట్టించుకోని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలి.

త్వరితగతిన పూర్తి చేస్తాం : కృష్ణారావు, బల్దియా ఎస్ ఈ



బల్దియాలో అభివృద్ధి పనులు కొన్ని పనులు ఆగినాయి బల్దియాలో నిధులు కొరతతో కాంట్రా క్టర్లకు బిల్లు రాక పనులు చేయ డానికి కొంత మంది కాం ట్రాక్టర్లు ఆసక్తి చూపటం లేదు. ఎలాగైనా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపడుతున్నాము. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం.

ఘనంగా ఇటికాల మధుసూదన్‌రావు వర్ధంతి



నవతెలంగాణ-కాజీపేట

నిట్ వరంగల్ ఆర్ఈసి వ్యవస్థాపకులు మాజీ వరంగల్ లోక్ సభ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ఇటికల మధుసూదన్‌రావు 59వ వర్ధంతిని నిట్ వరంగల్ ప్రధాన గేటు ఎదుట నిట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొలిపాక కరుణాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు మైదం సంజీవ, టెక్నికల్ ఆఫీసర్ రామ్ చందర్ హాజరై మధుసూదన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మధుసూదన్ రావు చొరవతోనే ఆర్ఇసి నిట్ వరంగల్లో స్థాపించబడిందని, ఆనాటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ చేతుల మీదుగా 1959లో పునాది పడిందన్నారు, శాస్త్ర సాంకేతిక రంగంలో వరంగల్ అభివద్ధి చేయాలనే ఉద్దేశంతో నిట్ తోపాటు కాకతీయ మెడికల్ కాలేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పోచంపాడు ప్రాజెక్టు సాధించారని, వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్ గా ఉండి వరంగల్ బస్‌స్టాండ్, ఆజాంజహిమిల్లు కార్మిక సంఘం అధ్యక్షులుగా అనేక సేవల ఆయన అందించారన్నారు.

హరిజన సేవా సమితి అధ్యక్షులుగా ఆదివాసి సంఘం వ్యవస్థాపకుడిగా పని చేశారని గుర్తు చేశారు, ఇటికల మధుసూదన్ రావు సేవర్ భావితరాలకు తెలిసేలా నిట్ ప్రధాన గేటు ముందు ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేశం, పోచయ్య, రాజు, యాకూబ్, కార్తిక్, మహబూబ్, సాంబయ్య, శ్రీనివాస్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు



నవతెలంగాణ-హన్మకొండ

ఉమ్మడి గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్య సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ విద్యాలయ సంస్థ కోఆర్డినేటర్ ఎస్.విద్యారాణి తెలిపారు. శుక్రవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన 24గంటల ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, ఐఐటి, నీట్, ఎంసెట్ లాంటి జాతీయ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ అధిక సంఖ్యలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ బీడీఎస్ లలో ప్రవేశాలు పొందేలా ఉత్తమ శిక్షణ ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల విద్యాలయాల సంస్థలచే నడపబడుచున్న 638 గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరి, రమేష్, బిక్షపతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వికాస్ మాస్టర్జీ లో హైస్కూల్లో ఇంగ్లీష్ ఎక్స్ట్రా వెగాంజా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శుక్రవారం వికాస్‌మాస్టర్జీ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఎక్స్ట్రా వెగాంజా-ఇంగ్లీష్ ఫెయిర్ అను కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాస్టర్జీ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి ఎస్.ఆశా జ్యోతి మాట్లాడుతూ మాస్టర్జీ విద్యాసంస్థల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పుతూ దానితోపాటు గ్లోబలైజేషన్‌కి అనుగుణంగా పిల్లలకు పాశ్చాత్య సంస్కృతి,భాషలను కూడా అదే విధంగా నేర్పిస్తున్నామని అందులో భాగంగానే ఈ ఇంగ్లీష్ ఎక్స్ట్రా వెగాంజాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇంగ్లీష్ భాషా సామర్థ్యంను ప్రదర్శిస్తూ తాము నేర్చుకున్న విద్యను, మౌఖికంగా ఫ్లకార్డుల ద్వారా చార్టుల ద్వారా ఎగ్జిబిట్లు తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆశాజ్యోతి, ప్రిన్సిపాల్ రాగి, వాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏవో కక్కెర్ల నాగరాజు, గీత,అనిత, అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
- ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నయీమ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సమ్మయ్య నగర్‌లోని ఎస్‌పిఆర్ జూనియర్ కళాశాలలో ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడినప్పటి నుండి 54ఏళ్లుగా దేశ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల హక్కుల కొరకు ఈ దేశంలోని ప్రజాస్వామిక శక్తులకు చేయూతనివ్వడానికి నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. దేశంలోని విద్యార్థులను ఏకం చేసి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడాన్ని బాధ్యతలను ఎస్ఎఫ్ఐ తన భుజస్కందాలపై వేసుకుందని, దానికి అనుగుణంగానే దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ఐ తన గళాన్ని కలాన్ని ఎప్పటికీ ఈ నియంతత్వ ప్రభుత్వాల మీద గళమెత్తుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా కనీసం తిండి, కూడు, గుడ్డకు కరువైన పేదలు ఓవైపు నుంటే పెట్టుబడుదారుల సంపద రోజురోజుకు కోట్లకుకోట్లు పెరుగుతుందని ఇంతఅసమానతలు ఉండడం స్వతంత్ర ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా లేదని అన్నారు.

అందుకే ఈ దేశంలో సమానత్వాన్ని సాధించడం కొరకే ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, సమ సమాజ నిర్మాణానికి ఈ దేశ స్వాతంత్ర్యానికై లౌకికదేశంగా ఏర్పడడానికి తమ ప్రాణాలు అర్పించి విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన అమరవీరులను తలుచుకొని నేటి తరం యువత విద్యార్థులు వాళ్ళ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, మంద వికాస్, కార్తీక్, సందీప్ శివ రాజ్ కుమార్, అభిరామ్, రాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం 5 గ్యారెంటీ పథకాలను అందించడానికి చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభలలో అర్హులైన ప్రతిఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం, గట్లకానిపర్తి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి గ్రామాలలో శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, ఒంటేరు వనమ్మ వీరస్వామి, జరుపుల మాజీబాయ్ వెంకట రామ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒకే దరఖాస్తులో ఐదు పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గ్రామస్తుల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు.

కుటుంబాల సంఖ్య ఆధారంగా దరఖాస్తులు వచ్చాయని, ఒకే ఇంటిలో వేరు వేరు కుటుంబాలు ఉండడంతో దరఖాస్తు ఫారాలు సరిపోవడం లేదని అదనంగా దరఖాస్తు ఫారాలు అందజేయాలని సర్పంచ్ సాంబయ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తు ఫారాలను కలెక్టర్ కార్యాలయం నుండి తెప్పించి అందజేస్తానని హరిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశాలలో తహసిల్దార్ సుభాషిని, ఎంపీఓ రంజిత్ కుమార్, టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ఆరు గ్యారెంటీ పథకాలు

నవతెలంగాణ-దామెర

ప్రజా సంక్షేమానికే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాగితాల శంకర్ కోరారు. మండలంలోని ఒగ్లాపూర్‌లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వము ఆరు గ్యారంటీ పథకాల అమలు చేయడం పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా అమలుపరుస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాల గురించి వివరించారు. వీటి దరఖాస్తులను పూరించి జనవరి 6 వరకు గ్రామపంచాయతీ ఆఫీసులో అప్పగించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యూనుస్:వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎస్సై అశోక్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 'అభయహస్తం' పథకంలోని 6 గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి, తహశీల్దార్ జీ.నాగరాజు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌లు కోరారు.శుక్రవారం మండలంలోని చౌటుపర్తి, ముస్త్యా లపల్లి, రామకృష్ణాపురం, ధర్మారం గ్రామాలలో పాల్గొని జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు, రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, సర్పంచులు గూడెం కృష్ణమూర్తి, బోట్ల సంధ్యా రవి, పెండ్లి రాజు, ఉమా సధానందం, ఎంపిటిసిలు కాకర్ల కౌసల్య సమ్మయ్య ప్రజాపాలన ఆఫీసర్లు డిటి సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియ హేమా నాయక్, ఎంపీవో అప్జల్, ఏపీఓ రమాదేవి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



'ప్రజాపాలన'లో ప్రజలకు ఇబ్బందులు కలుగనీయవద్దు

- ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి వాకాటి కరుణ
- బల్దియా పరిధిలోని పలు ప్రజాపాలన కౌంటర్ల సందర్శన







నవతెలంగాణ-హనుమకొండ / వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ప్రజా పాలన కార్యక్రమ ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి వాకాటి కరుణ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లాలోని 7వ డివిజన్ పబ్లిక్ గార్డెన్ లోని పద్మ శ్రీ నేరెళ్ళ వేణు మాధవ్ ఆడిటోరియంలో, వరంగల్‌జిల్లా జీడబ్ల్యు ఎంసీ పరిధి 14వ డివిజన్ బాలాజీ నగర్‌లో, 15 వ డివిజన్ గొర్రెకుంట జీపీ వద్ద కొనసాగుతున్న ప్రజాపాలన కౌంటర్‌లను కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, హన్మ కొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, అ శ్వని తానాజీ వాకడే, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న తీరును ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ప్రజల నుండి వస్తున్న దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులను, సిబ్బందిని ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆమె అడిగి తెలుసుకున్నారు. 28న ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? ఈరోజు దరఖాస్తుల సంఖ్య పెరిగిందా ? తగ్గిందా ? అని, దరఖాస్తుదారులకు రశీదులను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తు ఫారాలని పంపిణీ చేశారని, ఇంకా ఎన్ని దరఖాస్తు పత్రాలను అందించాల్సి ఉందని అడిగారు. ఈ సందర్భంగా జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులతో కౌంటర్లు, ఇతర ఏర్పాట్లను తెలుసుకున్నారు.దరఖాస్తు పత్రాలుఇవ్వని ప్రాంతాల్లోని ప్రజలకు వాటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు వచ్చిన వాకాటి కరుణకు పలువురు అధికారులు పూలమొక్కలను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్‌జీ, అశ్విని తానాజీ వాకాడే, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, తహశీల్దార్ విజయ్‌కుమార్, నోడల్ అధికారి మేన శ్రీను, డిఈ సంతోష్ బాబు, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ ముసాయిదాను నిర్ణీత గడువులోగా సమర్పించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావు గావాండే



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ ముసాయిదాను నిర్ణీత గడువులోగా సమర్పించే విధంగా జిల్లా వ్యయఅధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావు గావాండే అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా ఆధ్వర్యంలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంట్ టీంతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే సమావేశాన్ని నిర్వహించారు. వరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఎంతమంది అభ్యర్థులు పోటీ చేశారని, ఎన్నికల వ్యయ ముసాయిదాను సమర్పించారా లేదా అని జిల్లా అధికారులను ఎన్నికల పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే అడిగి తెలుసుకున్నారు. పరకాల నియోజకవర్గంలో 28మంది అభ్యర్థులు పోటీ చేశారని, ఇందులో 26 మంది అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ వివరాలను అందజేశారని, మ రో ఇద్దరు అభ్యర్థుల నుండి వ్యయ వివరాలు రావాల్సి ఉందన్నారు. అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 15మంది అభ్యర్థులు పోటీ చేశారని, ఇందులో 12మంది అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించినట్లు తెలిపారు. ఇంకాముగ్గురు అభ్య ర్థులు వ్యయ వివరాలు అందించాల్సి ఉందని అధికా రులు తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాల అకౌంట్స్ ఇచ్చారా లేదా ఇవ్వకపోతే వారితో మాట్లాడి శనివారం ఇచ్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే ఆదేశించారు.

అభ్యర్థులు సమర్పించిన వ్యయవివరాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల వ్యయముసాయిదాలో ఏవైనా వివరాలు సమగ్రంగా లేకపోతే వారికి నోటీసు జారీచేసి సరైన వివరాలను తీసుకో వాలని సూచించారు. వచ్చేనెల 4లోపు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయ వివరాలను సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి జి.నాగేశ్వర్‌రావు, సహాయ వ్య య పరిశీలకులు, నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హన్మకొండ



దైనందిన జీవితంలో సంపద కన్నా ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజు వ్యాయామం చేయడం ఒకటే మార్గమని, సంపద కన్నా ఎక్కువ సమయం ఆరోగ్యం కోసం కేటాయించాలని ఏవిపి, ఎంజిఎఫ్, గోల్డ్ డోనర్ వి. మాధవరావు అన్నారు. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం డిస్టిక్ 303 గవర్నర్ చింతం సారంగపాణి పదవి విరమణ కార్యక్రమం, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ కాన్ఫరెన్స్, అవార్డు మహోత్సవ కార్యక్రమం 303 రీజియన్ కౌన్సిలర్ తడక కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మాధవరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేశిని లక్ష్మీనారాయణ, జంగా గోపాల్ రెడ్డి, పచ్చిమట్ల ఎల్ల గౌడ్, పుల్లూరు శ్రీనివాస్, కూరాకుల భారతి, గిరిజ, సుధాకర్, తక్కలపల్లి శ్రీనివాస్, వాకర్స్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు

నవతెలంగాణ-గీసుకొండ



అసెంబ్లీ ఎన్నికల ముందు ఊకల్ గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి చుట్టు ప్రహరీ గోడ నిర్మిస్తానని హామీ ఇచ్చానని ఆ హామీనీ నిలుపుకునేందుకు శుక్రవారం ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఊకల్‌లో దాదాపు రూ.3లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సేవే తన ధ్యేయమని తను ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటానని అన్నారు. గంగదేవిపల్లి గ్రామ ఆర్చి నిర్మాణానికి కావాల్సిన మొత్తం ఖర్చు తనే భరిస్తానని స్పష్టం చేశారు. ఎలుకుర్తిలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ పనులను పరీక్షించానని ఆయన అన్నారు, కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రథం శ్రావ్య భరత్, మాజీ సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ వీరస్వామి, అక్కర్ల సుభాష్ నాగరాజు నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు వైద్యుల వీరారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి వీరారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, డైరెక్టర్ కందకట్ల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

- కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో నాయిని




నవతెలంగాణ-హన్మకొండ

గత ఎన్నికల్లో నా గెలుపు కోసం కషి చేసిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి హదయపూర్వక కతజ్ఞతలు తెలుపుతున్నానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్‌ని విష్ణుప్రియ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నా యిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన కార్యకర్తలు బూత్ ఏజెంట్స్ ప్రజలు ముఖ్య నాయకులందరికీ నా శిరస్సు వహించి కతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. కార్యకర్తలు క్రమశిక్షగా ఉంటూ నాగెలుపు కోసం పార్టీ కోసం కష్టపడ్డారు వారందరికీ నేను ధన్యవాదాలు తెలిపారు. కార్యకార్తలను నేను ఎప్పుడు కంటికి రెప్పల కాపాడుకుంటూ ఏ కష్టం వచ్చిన మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చినపథకాలను అర్హులైన ప్రజలందరికీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ స్కీం లను అమలు చేసామన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాస్‌రావు, డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, తౌటం రవీందర్, మాజీ కార్పో రేటర్లు ఎ.నాగరాజు, అబూబాకర్, గుంటి కుమార్, సుంచు అశోక్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ యాదవ్, నసీం జహాన్, టిపిసిసి ఎస్‌సి డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కార్యదర్శి పులి రాజు, మైనారిటీ డిపార్టుమెంటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం పాల్గొన్నారు.

పత్తిపాక లో అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక లో బొల్లెపల్లి స్కైలాబ్ గురుస్వామి ఇంట్లో శుక్రవారం అయ్యప్ప నారికేళి మహాపడిపూజను గురుస్వామి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సామల భిక్షపతి, జిన్నా ప్రతాప్ సేన రెడ్డి, సామల రవీందర్, చంద్రమౌళి, శివ, సదానందం, కిషన్, శ్రీధర్, కిరణ్, ప్రశాంత్, సుమన్, ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి నిరుపేదకి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

అర్హులైన ప్రతి నిరుపేదకి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేసేందుకు కృషి చేస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని సీతంపేటలో స్థానిక సర్పంచ్ జనగాం శరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ స్కీముల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి గ్యారంటీ స్కీంల అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అపోహలను ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దన్నారు. గడీల పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించి ప్రజల వద్దకే పాలనను అందించేందుకే కాంగ్రెష్ అధినేత్రి సోనియాగాంధీ కంకణబద్ధురాలై పనిచేస్తుందన్నారు. కొంత మంది పనిగట్టుకొని చేస్తున్న అసత్యపు ప్రచారాలను ప్రజలు ఎవరున నమ్మవద్దన్నారు. తెలంగాణలో దొరల పాలన అంతమైందని ఇక ప్రజాపాలనలో ప్రజల సంక్షేమాన్ని చూడబోతున్నారని అన్నారు. ఇది దొరల తెలంగాణ కాదని ప్రజల కోసం ప్రజల చేత ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల పాలనలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు. ప్రజలందరూ ఆగం కాకండని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అవసరమైతే ఇంకా కొన్నిరోజులు పెంచుకుందామని అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దారు చల్ల ప్రసాద్, ఏపీఓ రవిబాబు, మండల వ్యవసాయ అధికారిని అనురాధ, ఏపీఓ విజయలక్ష్మీ పీఆర్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి హరిత, ఏఈవో అనూష, పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోకల భగవాన్‌రెడ్డి, ఎంపీటీసీ బండారు రజిత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల జగన్‌మోహన్‌రెడ్డి, జాడి రాజీవ్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరి బహిష్కరణ

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని నాచినపల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు పెండ్యాల రాజు, అంద్ర రత్నాకర్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యకలాపాలకు భంగం కలిగించేవు వారి వ్యవహార శైలి ఉన్నందుకు పార్టీ నుండి బహిష్కరించినట్లు ఆయన తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేసేవారిని క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న ఐదు గ్యారెంటీ పథకాల అమలు కోసం చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఫారాలు అందజేస్తామని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ రవి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఇంటికి ఒక దరఖాస్తు ఫారాన్ని అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, జి పి సిబ్బందితో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

అదనపు ఆధార్‌కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల:



.మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ మండల సమితి మండల కార్యదర్శి జె.వెంకన్న డిమాండ్ చేశారు. అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ అధ్వర్యంలో శుక్రవారం డిప్యూటి తహసిల్దార్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆధార్ కార్డు లను మార్చ లేదని ఉమ్మడి రాష్ట్రం, ఉమ్మడి జిల్లా పేరును మార్చు కోవాల్సి ఉందని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడానికి శ్రీకారం చుట్టి ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అధార్ కార్డు లు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం గైడ్ లైన్స్ ఇచ్చిందన్నారు.మండలంలో ప్రస్తుతం ఉన్న ఆధార్ కేంద్రాలు ప్రజలకు సరిపోవడం లేనందున ప్రజలకు సౌకర్యార్థంగా అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈవినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు పి.నర్సింహరావు, మాగంలోకేష్, పిచ్చయ్య, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరిని కలిసిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో శు క్రవారం కాంగ్రెస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దీలిప్ రెడ్డి, మండల కన్వీనర్ సదానందం, ఉపసర్పంచ్ వెంకటేష్, నీలం మోహన్, ఉపేందర్, రామలింగం, గడ్డం యాదగిరి, తదితరులు ఉన్నారు.



అందరికీ సంక్షేమ పథకాలు : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలతో పాటు అభయహస్తం పథకం అందే విధంగా చూడాలని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శు క్రవారం ఆయన పట్టణంలోని 13, 8వ వార్డుల్లో అయన పరిశీలించారు. అనంతరం అభయహస్తం గురించి ప్రజలకు తెలియజేశారు. అభయ హస్తంతోపాటు, ఆరు గ్యారంటీ పథకాలు కూడా అర్హులకు దక్కాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, నాయకులు బుచ్చిరెడ్డి, బొట్ల నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, జాలిగం పరుశరాములు, మిద్దపాక స్టాలిన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో శుక్రవారం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని మండలాలకు చెందిన పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేసినట్లు చెప్పారు. 15 సంవత్సరాలుగా క్రిస్మస్ సందర్భంగా సొంత ఖర్చులతో పాస్టర్లకు దుస్తులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వారికి సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సత్యనారాయణరెడ్డి, చెంచార శ్రీనివాసరెడ్డి, నర్సింగరాజు, వంగాల మల్లారెడ్డి, యూత్ నాయకులు శివరాజ్ యాదవ్, పాస్టర్లు నల్లజాన్, ప్రభాకర్, కర్ణాకర్, మోజెస్, సంజీవ్, నర్సింగ్, బక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



రాష్ట్ర ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో సురేందర్, తహాశీల్దార్ వినయలతలు అన్నారు. శుక్రవారం మండలం లోని వనపర్తి, కొత్తపల్లి, నాగారం, మంథోనిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు సర్పంచ్ శ్రీధర్, ప్రవంతి, భాస్కర్, సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు దరఖాస్తులు స్వీకరించారు. వనపర్తి లో 360, కొత్తపల్లి లో 193, నాగారం లో 191మంథోనిగూడెం లో 114దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లత వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాలను పరిశీలించిన కాంగ్రెస్

మండలం లోని గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో సర్పంచి విజయమనోహర్, వెంకటేష్, కుమారస్వామి, సదానందం, దీలిప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమంలో జిరాక్స్ దరఖాస్తు చెల్లదు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

డిసెంబరు 28 నుంచి ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్దిదారులు దరఖాస్తు చేయుటకు జిరాక్స్ దరఖాస్తు చెల్లదని పాలకుర్తి ఎంపీడీవో వి.అశోక్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుమలగిరిలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐదు గ్యారెంటీ ల గురించి అనేక సందేహాలను నివృత్తి చేశారు.

ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం



ఆంధ్ర, తెలంగాణ ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ జీవన్, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీ హనుమంతు నాయక్ ను శుక్రవారం టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్ ఘనంగా సన్మానించారు. మండల కేంద్రానికి విచ్చేసిన వారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్టు ఆయన తెలిపారు.

అభయహస్తం దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం దరఖాస్తు ఫారాలు జిరాక్స్ కేంద్రాలు, ఇతర దుకాణాల్లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలను వార్డు అధికారులు గడపగడపకు వచ్చి ఇస్తారని చెప్పారు. ఎవరైనా బయట విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే ఆయా దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి శుభాకాంక్షలు





నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులతో పాటు మండలాల అధ్యక్షులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలు రాచరిక పాలనను అంతమొందించారని, కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కాపాడుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, సీనియర్ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, తొర్రూర్, రాయపర్తి, పెద్దవంగర మండలాల అధ్యక్షులు గిరాగని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్‌నాయక్, పెద్ది కృష్ణమూర్తిగౌడ్, మేకల కుమార్, ముద్దసాని సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని ఆశీర్వదించిన అర్చకులు

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డిల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ వేద మంత్రాలతో ఆశీర్వదించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ప్రజాపాలన పకడ్బంధీగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకాటి కరుణ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కమిషనర్ మహిళ శిశు సంక్షేమ శాఖ, ప్రజాపాలన ప్రత్యేక అధికారిణి వాకాటి కరుణ అన్నారు. శుక్రవారం ప్రజాపాలన పకడ్బందీగా నిర్వహించాలని ప్రజా పాలన, ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమ నిర్వహణలో తీసుకుంటున్న చర్యల గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కమిషనర్ మహిళ, శిశు సంక్షేమ శాఖ, ప్రజాపాలన ప్రత్యేక అధికారిణి వాకాటి కరుణ శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్ కుమార్ లతో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులతో అందుతున్న సేవల గురించి ఎందుకోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. . జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులకు కావలసిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని కలెక్టర్ వివరించారు. ప్రజా పాలన దరఖాస్తుల సమర్పణ, ఏదైనా సందేహాలు, సలహాలు, సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామని, ప్రజలకు ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే, కంట్రోల్ రూమ్ లోని నెంబర్. 8716293880 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి సీతారాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీపీవో వినోద్ కుమార్, స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత ప్రజాపాలన ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సద్గురు సేవాలాల్ భవన నిర్మాణంలో జాప్యం..







చేతులెత్తేసిన కాంట్రాక్టర్

ఇనుప రాడ్లతో పాటు ఇసుక తరలింపు

అడ్డుకున్న గిరిజనులు

నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణంతో పాటు భవన నిర్మాణంలో జాప్యం నెలకొంది. మండల కేంద్రంలో గల కూసిగుట్ట వద్ద సబ్ స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ భూమి ఉండడంతో 2023 ఫిబ్రవరిలో అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ, తహసిల్దార్లు స్థలాన్ని కేటాయించారు. కేటాయించిన స్థలంలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం తో పాటు భవన నిర్మాణానికి ఫిబ్రవరి నెలలోనే శ్రీకారం చుట్టి ఆలయ, భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఆలయ, భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని నిర్వాహకులు తెలిపారు. 2023 సెప్టెంబర్ 4న అప్పటి వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లు భూమి పూజ నిర్వహించడంతో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించాడు. గత నాలుగు నెలలుగా ఆలయ, భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగాయి. ఆలయ నిర్మాణంతోపాటు భవన నిర్మాణం కోసం పిల్లర్ గుంతలు తీసి స్టీల్ బుట్టాలను తయారుచేసిన కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశారు. పనులు చేసేందుకు విద్యుత్తు అందుబాటులో లేకపోవడంతో చేయలేమని కాంట్రాక్టర్ చేతులెత్తేశాడని నిర్వాహకులు తెలిపారు. నాలుగు నెలలుగా ఎలాంటి పనులు చేయకపోవడంతో ఉన్న ఇనుపరాడ్లతో పాటు ఇసుకను కాంట్రాక్టర్ డీసీఎం, ట్రాక్టర్లలో తరలించారు. విషయం తెలుసుకున్న గిరిజన నాయకులు ఇనుప రాడ్లతో డీసీఎం లోడు చేయడంతో డీసీఎం వెళ్లకుండా అడ్డుకున్నారు. అధికారులు, కాంట్రాక్టర్, నిర్వాహకుల నిర్లక్ష్యంతో సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు భవన నిర్మాణం జరగలేదని గిరిజన నాయకులు ఆరోపించారు. ఇనుప రాడ్లతో తయారుచేసిన కొన్ని బుట్టలు మాత్రమే వదిలి మిగతా బుట్టలను డీసీఎం లో తరలించారు. ఈ విషయంపై కాంట్రాక్టర్ ను అడుగగా విద్యుత్ తోపాటు నీటి సౌకర్యం లేదని, అనుమతులు లేవని తెలిపారు. గత నాలుగు నెలల క్రితమే ఇనుప రాడ్లు డంప్ చేశామని, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడంతో సుమారు మూడు లక్షల వరకు నష్టపోయామని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు వెలువడిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

నిర్వాహకుల తప్పిదం వల్లే సేవాలాల్ ఆలయ నిర్మాణంతో పాటు, భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ నిర్వాహకుల తప్పిదం వల్లనే సామాగ్రిని తరలించాడని గిరిజన నాయకులు ఆరోపించారు. ఆలయ నిర్మాణం కోసం విద్యుత్ సౌకర్యంతో పాటు నీటి సౌకర్యం కల్పిస్తానని ఆల య నిర్మాణ నిర్వాహకులు కాంట్రాక్టర్ ను మాయ మాటలు చెప్పి మోసం చేశాడని తెలిపారు. విద్యుత్ సౌకర్యంతో పాటు నీటి సౌకర్యం కల్పించక పోవడంతో ఆలయ నిర్మాణానికి కాంట్రాక్టర్ శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం నిర్వహకుల తప్పిదం వల్లనే గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కించపరిచారని, కాంట్రాక్టర్ తమ సామాగ్రిని తరలించేందుకు నిర్వాహకులు అండగా నిలిచారనే విమర్శలు ఉన్నాయి. స్వలాభం కోసం నిర్వాహకులు పనిచేశారు తప్ప ఆలయ నిర్మాణం కోసం ఏనాడు శ్రద్ధ పెట్టలేదని, ఆలయ నిర్మాణం పేరుతో గిరిజనులందరిని నిర్వాహకులు మోసం చేశారని గిరిజన నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి ఆలయ నిర్మాణానికి ఉపయోగపడే విద్యుత్ సౌకర్యంతో పాటు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని గిరిజనులు కోరుచున్నారు.

విద్యుత్ సౌకర్యం లేకపోవడమే పనుల్లో జాప్యం

ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ ఏఈ పుల్లయ్య

సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరై, పనులు చేయడానికి కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసు కున్నాడు. విద్యుత్ సౌకర్యం లేకపోయినప్పటికీ కాం ట్రాక్టర్ రెండు, మూడు రోజులుగా జనరేటర్‌ను ఏర్పాటు చేసి ఇనుపరాడ్లతో బుట్టలు తయారు చేశాడు. విద్యుత్ సౌకర్యం లేక వర్షాలకు ఇనుప రాడ్లు తుప్పు పట్టి పోయాయి. తాత్కాలిక విద్యుత్ మీటర్ కోసం కాంట్రాక్టర్ దరఖాస్తు చేసు కున్నప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. అగ్రిమెంట్ అయిన పనులను విద్యుత్ మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

ప్రజా పాలన కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజా పాలన, 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమం నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకునేందుకు శు క్రవారం పలు ప్రాంతాల్లో పర్య టించినట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. కార్యక్రమ నిర్వహణ చర్యల గురించి తెలుసుకునేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి, కమి షనర్, ప్రజా పాలన ప్రత్యేక అధికారి వాకాటి కరుణ జిల్లాలో పర్యటించేందుకు వచ్చారని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులకు కావలసిన అన్ని దర ఖాస్తులు సంబంధిత కేంద్రాల్లో సిద్ధంగా ఉంచినట్లు కమిషనర్ కరుణకు వివరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణ ఏదైనా సందేహాలు, సలహాలు, సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామని, ప్రజలు ఏమైనా సమ స్యలు ఉంటే, సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ ఫోన్‌నెంబర్ 8716293880లో సంప్రదించాలని అయన సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షి ంచేందుకు వచ్చిన వాకాటి కరుణకు కలెక్టరేట్ వద్ద ఆయన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి పుష్పగుచ్ఛం అం దజేసి స్వాగతం పలికారు. ప్రజా పాలన రాష్ట్ర నోడల్ అధికారి వాకాటి కరుణ రఘునాథపల్లి మండలం గోవ ర్ధనగిరి, స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో జరుగుతున్న దరఖాస్తు కేం ద్రాలను సందర్శించారని తెలిపారు. ఈకార్య క్రమంలో డిసిపి సీతారాం, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఈఓ వినోద్‌కుమార్, ఎంపీడీవోలు, ఎమ్మార్వో సంబంధిత ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

రేపే సోమనాథ కళా పీఠం పురస్కార ప్రధానోత్సవాలు

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జన గామ జిల్లా పాలకుర్తిలోని సోమ నాథ కళా పీఠం సాహిత్య సాం స్కృతిక వేదిక 2021-22 ద్వైవార్షిక పురస్కారాలకు ఎంపికైన గ్రహీ తలకు రేపే (డిసెంబర్ 31న ఆదివారం) అందజేస్తున్నామని సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్‌లు తెలిపారు. శు క్రవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీనం సింహస్వామి దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఉదయం 10:30 గంటలకు పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగెడ కిషన్‌రావు, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి పూర్వ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.జయరామరెడ్డిలు ముఖ్య, గౌరవ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. సోమనాథ సాహిత్య పురస్కారంకు డాక్టర్ కానుకుర్తి శెట్టి సోమశేఖర్, సోమనాథ సామాజిక శోధన పురస్కారంకు డాక్టర్ నలిమెల భాస్కర్, సోమనాథ రంగస్థల పురస్కారంకు మంచాల రమేష్, పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారంకు డాక్టర్ మైథిలి అబ్బరాజు, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారంకు ఎంఎస్ఆర్ వెంకటరమణ, ముశం దామోదర్‌రావు, ప్రాచీన చరిత్ర వైజ్ఞానిక పరిశోధన పురస్కారంకు డాక్టర్ సిఎస్ఆర్ ప్రభు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారంకు డాక్టర్ అరూరి మహేందర్, దేవగిరి రాజయ్య స్మారక బిరుదుకు బూస రేణుకారాధ్య ఎంపికయ్యారని తెలిపారు. ఈకార్యక్రమంలో కవులు, రచయితలు, సాహితీవేత్తలు గ్రామస్తులు పాల్గొని పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మహిళలకు ప్రాధాన్యతనివ్వాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాబోయే పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామమోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాలలో ఎలాంటి ప్రాధాన్యత కల్పించకపోవడంతో వారి అభివృద్ధికి నోచుకోలేక అవకాశాలు పొందుకోలేని పరిస్థితిలో వారి హక్కుల సాధనలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళలకు ప్రాధ్యానత కల్పించి రాజకీయపరంగా హక్కులను నిర్ధారించే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో సింగారపు రవి, శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం లో అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సర్పంచ్ లు బానోత్ ప్రవల్లిక, భూక్య బుజ్జి, ఎంపిడివో రవీందర్ లు అన్నారు. ప్రభుత్వ అదేశాల మేరకు మండలంలోని బిఆర్ఎస్ తండా, మద్రిగూడెం, బుద్దారం గ్రామాలలో శుక్రవారం ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహించి ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి దరఖాస్తు లు స్వీకరిస్తోందని చెప్పారు. దరఖాస్తు దారులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా నేరుగా సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించి రశీదులు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో 1200 ల దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపిడివో రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బుద్దారం సర్పంచ్ భూక్య కమిలి,అధికారులు కె.రామారావు, రజిని, ప్రశాంత్, మహేష్, కిషోర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి: ఎంపీపీ

నవతెలంగాణ-మరిపెడ



ప్రభుత్వ పథకాల ను లబ్ది పొందటానికి అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని లచ్చ తండా, బుక్య తండా, వెంకంపాడు, చింతల గడ్డ తండా, బుర్కి తండ, నేత వాత్ తండ లో ప్రజా పాలన కొనసాగింది. లచ్చ తండాలో జరిగిన గ్రామసభకు, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, ఎంపీడీవో కే దన్ సింగ్, లతో కలిసి పాల్గొన్నారు. ఆయా గ్రామసభ లో దరఖాస్తులు ఇచ్చిన వారికి వారికి రశీదులు అందజేశారు. ఈనెల 28 నుండి జనవరి 6 వరకు కొనసాగే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని అరుణ రాంబాబు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ డి.సైదులు, ఎంపీడీవో కే.ధన సింగ్, ఎస్సై మౌలానా, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరా సింగ్, ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, పిఆర్ ఏఈ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, పోలీస్ డిపార్ట్మెంట్, ఆశా కార్యకర్తలు తదితర ప్రభుత్వ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు



పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోనుగోడు గ్రామంలో అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరూ దంఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహ సిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, అగ్రికల్చర్ ఆఫీసర్ రాకేష్, పోనుగోడు గ్రామ సర్పంచ్ ముదురు భిక్షపతి, ఎంపీటీసీ బాదావత్ రజిత సోము నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు కొమ్మాలు, మధు, ప్రదీప్‌రెడ్డి, శంకర్, రసూల్, శ్రీనివాస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావుకు వినతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ టికెట్ ఇవ్వాలని కోరుతూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు ల సమక్షంలో తొర్రూర్ జెడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ వినతి పత్రం ఇచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమం నుండి టిఆర్ ఎస్ లో నమ్మకంగా పనిచేస్తూ అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయని, వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తే ఎర్రబెల్లి దయాకర్ రావు అండ తో గెలుస్తానన్నారు.



సత్యవతి రాథోడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరుడు కిషన్ నాయక్ దశ దిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌లు హాజరై నివాళులర్పించారు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం పెద్దతండా గ్రామపంచాయతీలో నిర్వహించిన దశ దినకర్మకు హాజరై కిషన్ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చై ర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్సీ, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఇల్ల ందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎంపీ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు, రెడ్యా నాయక్, శంకర్ నాయక్, ముత్తిరెడ్డి యాదగిరి, పెద్ది సుదర్శన్ రెడ్డి, హరిప్రియా, గండ్ర వెంక టరమణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జాన్సన్ రాథోడ్, పెద్ది స్వప్న, చిలు కానగర్ మహబూ బాబాద్ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, నూకల నరేష్ రెడ్డి, బండి వెంకట్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రనాయక్ వాల్యా నాయక్, సత్యాలు, బోడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణను ప్రధాని మోడీ గాలికి వదిలేశారు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరన్న



నవతెలంగాణ-చిన్నగూడూరు

దేశ రక్షణను ప్రధాని మోదీ గాలికి వదిలేసారని అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరన్న అన్నారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో కందుకూరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి మండలాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌పై అగంతకులు దాడి చేసిన అంశాన్ని లోక్ సభలో చర్చించాలంటూ ప్రశ్నించిన ఎంపీలను మోదీ సర్కార్ అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. పార్లమెంటును రక్షించుకోలేని మోదీ ఈ దేశాన్ని ఏ రకంగా కాపాడుతారని ప్రశ్నించారు. మత ద్వేషాలను రెచ్చగొట్టి బీజేపీ కాలం గడుపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. దరఖాస్తులకే పరిమితం కాకుండా సత్వరమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, దంతాలపల్లి మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, నర్సింహులపేట మండల కార్యదర్శి సర్వర్, జక్కుల లింగన్న, కొమ్మినేని రామేశ్వరం, కొమ్మినేని వెంకటరమణ, మిడతపెల్లి వెంకన్న, గుండెపురి వెంకటయ్య, కాగిత వీరయ్య, సూరబోయిన లింగన్న, బొల్లు వీరన్న, మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం లోని వెంకటగిరి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. బొమ్మనపల్లి రఘునాథచార్యుల, కుమార శర్మ ఆలయ పూజారి ఆదర్శ శర్మ ఆధ్వర్యంలో కలశ పూజ హోమం, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు -రంగమ్మ దంపతులు, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు ఆధ్వర్యంలో శంకుస్థాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిర్మాణ కమిటీ కార్యదర్శి లింగాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి గౌండ్ల మల్లయ్య, గ్రామ పెద్దలు ఎలుకరామ్ రెడ్డి, సొల్లేటి సత్యనారాయణ, వెంకట్రావు, మంగ యాకయ్య, మాజీ సర్పంచ్ గౌండ్ల వెంకన్న, గాయత్రి గ్రానైట్స్ వద్దిరాజు దేవేందర్, కేసముద్రం మార్కెట్ కమిటీ సభ్యుడు జాటోత్ హరీష్ నాయక్, రైతుబంధు మాజీ కన్వీనర్ దామర కొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పల్లెర్ల కేశవరావు విరాళంగా ఇవ్వగా, ఆలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ పల్లెర్ల రమేష్ 10 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. దాదాపు 50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు దాతలు విరాళాలను ప్రకటించారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షునిగా గాదే అజయ్ నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గాదే అజయ్‌ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లా యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో శుక్రవారం నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గాదే అజయ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కొంతకాలంగా కృషి చేస్తున్నందున పార్టీలో క్రియాశీలకంగా ఎన్నికల్లో ఎంతో కష్టపడి పని చేసినందుకు అతనిని గుర్తించి ఆ గ్రామ అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు గాదే అజయ్ మట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో కాకుండా జరగబోయే ఎన్నికల్లో కూడా పార్టీ అభివృద్ధికి కషి చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసే వారి అభివద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, మాజీ మండల కార్యదర్శి దండంపల్లి సైదులు, నాయకులు బింగి రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చా: ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్





సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

నవతెలంగాణ-మరిపెడ

ప్రజల్లో మార్పు తీసుకురావడానికి నేను రాజకీయాలోకి వచ్చానని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం కొరివి మండల కేంద్రంలోని డోర్నకల్ నియోజకవర్గ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామచంద్రునాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల ద్వారా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. కొన్ని పోరాటాలలో నేను ప్రత్యక్షంగా పాల్గొన్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. ఆర్థికంగా మీకు సాయం చేయకపోయినా రాజకీయపరంగా నా సహాయం నిరంతరం ఉంటుందని హామీ ఇచ్చారు. నేను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి వచ్చినట్లు పేర్కొన్నారు.అనంతరం పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్యేకు సీపీఎం పార్టీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలవాల వీరయ్య, సీపీఎం మండల కార్యదర్శిలు, దుండి వీరన్న, ఎం.కోటయ్య, యు. శ్రీనివాసరావు, గుణగంటి మోహన్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిట్టల వెంకన్న, దర్గయ్య, భౌన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్, ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతిబా స్, ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన దరఖాస్తులను వృధా చేయరాదు

మరిపెడ:

ప్రజా పాలన దరఖాస్తులను వృధా చేయరాదని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. దరఖాస్తులు నింపడంలో తప్పులు చేయరాదని దరఖాస్తులను ముందుగా చదువుకొని తర్వాతనే పూర్తి చేయాలని, అర్థం కాకపోతే అధికారులను అడిగి లుసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు 2024 జనవరి ఆరవ తేదీ లోపుగా అందజేయాలన్నారు. దరఖాస్తులను నింపేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించినట్లు, దరఖాస్తులను నింపేందుకు డబ్బులు వసూలు చేసిన, దరఖాస్తులను జిరాక్స్ తీసిన కఠిన చర్యలు తీసుకుంటాంమాన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని డాక్నా తండా లో ఏర్పాటుచేసిన అభయ హస్తం గ్యారెంటీల పథకాలకు అందజేసే దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం సందర్భంగా పర్యటించే సభలో రామచంద్రనాయక్ మాట్లాడారు. దదరఖాస్తుల పంపిణీలో అధికారులు లబ్ధిదారులను గుర్తిస్తూ దరఖాస్తులు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.దరఖాస్తులు అందించేటప్పుడు వారి అవసరాలను గుర్తించి దరఖాస్తులను అందజేయాలన్నారు. ప్రభుత్వం అభయహస్తం కింద గ్యారంటీ పథకాలకు అందించే ప్రతి దరఖాస్తును స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, మునిసిపల్ కమిషనర్ రాజు, ఉప తహసీల్దార్ నారాయణరెడ్డి, ఇతర శాఖల అధికారులు సిబ్బంది అంగన్‌వాడీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

ప్రజలు దరఖాస్తులను అందించే విషయంలో తప్పులు రాయరాదని జనవరి 6వ తేదీ లోపుగా ఇచ్చేందుకు అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ తెలిపారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అభయ హస్తం గ్యారెంటీల పథకాలకు అందజేసే దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులు అందించే ప్రతి దరఖాస్తును స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తును త్వరగా అందించాలనే ఉద్దేశంతో తప్పులు రాస్తూ వృధా చేయరాదన్నారు. దరఖాస్తులను నింపేందుకు కూడా ప్రభుత్వం సిబ్బందిని నియమించిందని తెలియజేశారు. పూర్తి చేసిన దరఖాస్తుకు రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేసి అందచేయాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పూర్తి చేసిన దరఖాస్తును ప్రభుత్వ విప్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా నోడల్ అధికారి అనిల్ కుమార్ తహసీల్దార్ నరేష్ వైద్యశాఖ అధికారులు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆశీస్సులతోనే విజయం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మర్యాదపూర్వకంగా కలిసిన ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్

నవతెలంగాణ-తొర్రూరు

అతి చిన్న వయసులో ఎంతో భారీ మెజార్టీతో గెలుపొంది యువతకు ఆదర్శంగా నిలిచిన ఆదర్శ ఎమ్మెల్యే యూత్ ఐకాన్ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డిలను వాలీబాల్ అసోసియేషన్ తొర్రూరు అధ్యక్షులు గొడిశాల నగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులు ప్రజలందరి ఆశీస్సులు, మన్ననలు, సహకారంతో అద్భుతమైన విజయం సాధించానని, ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరి అభీష్టము, ఆకాంక్షల మేరకు పనిచేసి పాలకుర్తిని అభివృద్ధి పథంలో నిలుపుతానన్నారు. అదేవిధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి శంకర్, కోశాధికారి తుమ్మల ఫణీంద్ర, ఉపాధ్యక్షులు కొండం జనార్ధన్, కోఆర్డినేటర్ రాయిపెల్లి యాకయ్య, సలహా దారులు జోగి వెంకన్న, సూరం ఉపేందర్ రెడ్డి, అప్పిడి వెంకట్ రెడ్డి, సభ్యులు గుర్రం వెంకన్న, జాఫర్ అలీ,



కొమ్మనబోయిన వెంకన్న, కోట మురళి, నాగరాజు, సంతోష్, సురేష్ రవికుమార్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు బెంచీలు పంపిణీ

తొర్రూర్‌రూరల్:

పాఠశాల విద్యార్థులకు ఎన్నికల హామీలో భాగంగా మండలంలోని గుడిబండ తండా గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఎన్నారైల సహకారంతో బెంచీలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పాఠశాల



విద్యార్థులు వచ్చి మాకు పాఠశాల తరగతులలో కింద కూర్చొని విద్యాభ్యాసం చేయడం ఇబ్బందిగా ఉందని చెప్పడంతో తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణం పాఠశాల విద్యార్థులకు బెంచీలను బహూకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, తాను ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లోపే పాఠశాల విద్యార్థులకు ఎన్నారైల సహకారంతో బెంచీలను సమకూర్చానని, పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి, దాతలు చింతల మౌనిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య, నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కామేడ్ర్ ధర్మన్న సేవలు చిరస్మరణీయం.. జీవితం స్ఫూర్తిదాయకం..



సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధిరెడ్డి

సీపీఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మన్న 23వ వర్ధంతి సభ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

పేదల పక్షపాతిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం తుదిశ్వాస వరకు ఉద్యమం చేసిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ ధర్మన్న అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి రెడ్డి అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలోని స్థానిక ధర్మన్న విగ్రహం వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్మన్న 23వ వర్ధంతి సభ నిర్వహించారు. సభకు ముందు సీపీఐ సీనియర్ నాయకులు చొప్పరి వెంకటయ్య సీపీఐ పతాకా విష్కరణ గావించారు. అనంతరం ధర్మన్న విగ్రహంకు విజయ సారధి, సీపీఐ నాయకులు పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధర్మన్న వర్ధంతి సభ సీపీఐ కోరుకొండపల్లి



గ్రామ శాఖ కార్యదర్శి గుండెల కొమురయ్య అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన బి విజయ సారధి రెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కేసముద్రంలో సీపీఐ 75వ వార్షికోత్సవాలను నిర్వహిస్తుండగా ఆయనకు ఆకస్మికంగా మాయదారి గుండెపోటు రావడం జరిగిందని, దానితో మృత్యువుతో పోరాడి డిసెంబర్ 29న భౌతికంగా మనకు దూరమయ్యారని, ధర్మన్న ఆశయాల సాధనలో పోరాటాలు గావించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులన్నారు. . ధర్మన్న జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్, సీపీఐ మండల నాయకులు కౌటం ఉపేందర్, బోనగిరి హైమావతి, పూజారి రవి, మంగి ఉప్పలయ్య, మంగి సూరయ్య, భూక్యా శ్రీనివాస్, భూక్య దేవేందర్, పెద్దబోయిన శ్రీనివాస్, కొత్తపెల్లి వెంకన్న, మంగి చిన్న ఉప్పలయ్య, ధర్మన్న అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం..

మహబూబాబాద్:

మహనేత అమరజీవి సీపీఐ నాయకులు బ్రాహ్మణపల్లి ధర్మయ్య అలియాస్ ధర్మన్న 23వ వర్ధంతి సందర్భంగా సిపిఐ నేతలు అభిమానులు రక్తదానం చేశారు. శుక్రవారం ధర్మన్న స్థూపం వద్ద నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో స్వయంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పాల్గొన్నారు అనంతరం బి విజయ సారధి మాట్లాడుతూ ధర్మన్న వేలాది మంది అభిమానులు సంపాదించుకున్నారన్నారు. రక్తదానం చేయడం మంచి పరిమాణమన్నారు రానున్న కాలంలో కూడా ధర్మన్న ట్రస్టు ఆధ్వర్యంలో సీపీఐ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈరక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు అభిమానులకు అభినందనలు తెలిపాడు.. ఈకార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, ధర్మన్న సతీమణి, 36 వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి, ధర్మన్న కుమారుడు ఎన్నారై రంజిత్ రెడ్డి, పెరుగు కుమార్ పాండురంగ చారి, రేష పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, పరిపెల్లి వెంకన్న, తండా సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, లింగ్యా నాయక్. పాల్ మహమూద్, కేదాసు రమేష్ అజ్మీర వేణు, మంద శంకర్, తండ సందీప్, జలగం ప్రవీణ్, కందుకూరి షరీఫ్‌లు పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీల పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకం ఇంటింటా సౌభాగ్యమని శనిగపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రామరాజు భిక్షపతి అన్నారు. శుక్రవారంనా 9వ వార్డు బీసీ కాలనీలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సదస్సు జరిగింది. స్థానిక వార్డు కౌన్సిలర్ భానోత్ హరిసింగ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రామరాజు భిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాన్ని అర్హులైన అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ కాబట్టి ఇతర రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భయపడాల్సిన పని లేదన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రభుత్వం కూడా ప్రజలను కన్నబిడ్డల్లా కాపాడుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు, యువనాయకులు అజారుద్దీన్, వీరమల్ల సురేష్, గంటా శ్రీనివాసరావు నోడల్ అధికారులు రామకృష్ణ, శైలజ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ మాజీ సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డి మృతి

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరిపెడ మాజీ సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన కొంపల్లి రాంరెడ్డి, 1990 నుండి 96 వరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, నిలుకుర్తి సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ గా, 1996 నుండి 2001 ఒకటి వరకు మరిపెడ మేజర్ గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. రామ్ రెడ్డి చివరి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. మరిపెడ మేజర్ గ్రామ సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలను గ్రామ ప్రజలు మర్చిపోలేరన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలను విష జ్వరాలు, దుర్గంధం నుండి కాపాడుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం (బంగ్లా)లో మున్సిపల్ కార్మికులతో ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా సబ్బులు, కొబ్బరి నూనెలు కార్మికులకు ఇవ్వడం లేదని, ఆరు ఏడు నెలల నుండి పిఎఫ్ జమ కావటం లేదని గత మే నెల లో పెరిగిన వెయ్యి రూపాయలు ఇవ్వకపోగా మూడు నెలల జీతం పెండింగ్ లో ఉందన్నారు. . మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు అయ్యేటట్లుగా చర్యలు తీసుకొని అర్హులందరిని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని పై సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఎండి షరీఫ్, వీరయ్య, హరి, భిక్షం, నరసమ్మ, బాలు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్ర మృతి సీపీఐకి తీరనిలోటు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు పందాల రామచందర్ మృతి తీరని లోటని గ్రామ కార్యదర్శి గురు యాదగిరి అన్నారు. అనారోగ్యంతో ఆయన మృతి చెందగా ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిన మహా నాయకుడు రామచంద్రు అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిళ్ళపల్లి రమేష్ బమ్మెర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం లో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్ లపై చర్యలు తీసుకోవాలని బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర రాము రెవెన్యూ అధికారులను కోరారు. అక్రమంగా వెలుస్తున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని బిజెపి గిరిజన మోర్చా అధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహశీల్దారు సుధాకర్‌కు వినతి పత్రం అందించారు. అక్రమ వెంచర్‌లపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని లేని పక్షంలో బిజెపి అధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఎస్సై జీనత్ కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-గార్ల



మండలంలో నూతనంగా ఎస్సైగా నియమితులైన ఎన్.జీనత్ కుమార్‌ను మండల బిఎస్పి పార్టీ అధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈకార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ నాయకులు శ్రీనివాస్, జీవన్, విజయ్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రజా పాలన దరఖాస్తులను కొమ్మనపల్లి సర్పంచ్ పాడియ రమేష్ శుక్రవారం వైస్ ఎంపిపి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ లు, ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు కలిగిన ప్రజాపాలన దరఖాస్తులను అర్హులైన లబ్దిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారపు మహేందర్, బాలాజీ నాయక్, మెగ్యా నాయక్, బిచ్య నాయక్, రమేష్‌నాయక్ లు ప్రజలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాల కోసం తోపులాట..?

- సమన్వయం పాటించాలి : స్పెషల్ అధికారి, ఎంపీడీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసేందుకు శుక్రవారం అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం మండలంలో రెండోవరోజు కొనసాగింది. ఈ క్రమంలో తాడిచెర్లలో పాత జిల్లా పరిషత్ పాఠశాల,గ్రామపంచాయతీ దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ల వద్ద పామ్స్ కోసం లబ్దిదారులు ఉద్రిక్తత నెలకొనడంతో తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న మండల స్పెషల్ అధికారి అవినాష్, ఎంపీడీఓ నరసింహమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని కౌంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విదివిధానాలతో దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. పామ్స్ కోసం ఎవరు ఆందోళన చెందొద్దని, అందరికి పామ్స్ అందు తాయన్నారు. గ్రామం పెద్దది కావడంతో ఒకేసారి ప్రజలు వచ్చారని జనవరి 6 వరకు గ్రామంలో 6 కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్,ఏఎస్ఓ శివ,విఓఏలు, ప్రజలు పాల్గొన్నారు.





ఆర్అండ్ఆర్ ప్యాకేజి జాబితా ప్రదర్శన

- పేర్లు తప్పినవారు దరఖాస్తు చేసుకోవాలి : అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అద్వాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిగలవాగు ప్రాజెక్టు ముంపునకు గురైన భూ నిర్వాసితుల భూములకు దాదాపు రూ.9 కోట్ల పరిహారం ఇటీవల ఇరిగేషన్ అధికారులు చెల్లించిన విషయం తెలిసిందే. అయితే ముంపుప్రాంతం గతంలో పోచంపల్లి అనే గ్రామం ఉండేదని నిర్వాసితులకు తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి చెల్లించాలని పలుమార్లు విన్నవిఎంచడంతో దాదాపు 71మంది కుటుంబాలకు ఆర్అండ్ఆర్ మంజురైనట్లు శుక్రవారం భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జాబితాను గ్రామంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు తప్పిన నిర్వాసితులు ఆందోళన చెందవద్దని అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, ఇరిగేషన్ డీఈ మధుసూదన్, ఏఈ రంజిత్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ నరసింహమూర్తి,సర్పంచ్ రాజు నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొస్త్రడయ్య, ఆర్ఐ సరితా,సర్వేయర్ రవిందర్,జూనియర్ అసిస్టెంట్ మదు,పంచాయతీ కార్యదర్శి సునీత,భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోండి

- అదనపు కలెక్టర్ పి శ్రీజ

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజాపాలన దరఖాస్తుల కోసం కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పెడు వీరాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దరఖాస్తులు 6 గ్యారంటీల పథకాల కొరకు లబ్ధిదారులు తరకాపు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దరఖాస్తుదారులకు. సంబంధించిన పత్రాలు కేంద్రం వద్దనే తీసుకోవాలని తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు కు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సమ్మయ్య అధికారులు పాల్గొన్నారు.

జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

- ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

నవతెలంగాణ-గోవిందరావుపేట

జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ టీం లీడర్‌గా వ్యవహరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియిగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ముందుగా వ్యాధి గ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 14/ కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. సి ఐ శంకర్, ఎస్ఐ షేక్ మస్తాన్ బందో బస్తు ఏర్పాటు చేశారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీలు ఆలూరి శ్రీనివాస్, ఏడుకొండలు, ఉపసర్పంచ్ హనుమంతరావు, అగ్రికల్చర్ అధికారి, జితేందర్, విద్యుత్ ఏఈ దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వినియోగించుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ -మహాముత్తారం

ప్రజల వద్దకు ప్రజా పాలన అని, ప్రజా పాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రత్నం సుభద్ర అన్నారు. శుక్రవారం ప్రజాపాలన మహా ముత్తారం మండల కేంద్రంలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కో ఆప్షన్ మెంబెర్ నజీర్‌ఖాన్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, ఉప సర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వేణు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి: మేనేజర్

నవతెలంగాణ -మహాముత్తారం

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అవగాహన చేసుకుని వినియోగించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిప్పని సంతోష్ అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పీపీ) గ్రామ పంచాయతీలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. బ్యాంకు సేవలు,ఉపయోగాలు ,ఇన్సూరెన్సు మరియు సైబర్ క్రైమ్ గురించి కళాజాత బదం చేత మ్యాజిక్ చేస్తూ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ రోహన్ ,కళాజాత బందం విజయ్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకృష్ణ, రాజేష్ గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలి : డీఈఓ జి పాణిని

నవతెలంగాణ - ములుగు



ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని డీఈఓ జి పాణిని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని 9 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు జనవరి 1 నుండి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. అన్ని కేజీబీవీ పాఠశాలలకు ఐఎఫ్పి ప్యానెల్స్ వచ్చినందున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు డిజిటల్ బోధన అందించాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, స్వీయ రక్షణను పెంపొందించేలా కరాటే శిక్షణ కార్యక్రమం అమలు చేయాలన్నారు. 6 కేజీబీవీలలో ప్రతి కేజీబీవీకి 8 చొప్పున కంప్యూటర్లు వచ్చాయని వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అకడమిక్ క్యాలెండర్ అనుసరించి డిసెంబర్ 31 లోగా పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. జనవరి 1 నుండి అన్ని పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం అదనంగా ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి 100 శాతం ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, రమాదేవి, సాంబయ్య, కన్సల్టెంట్ మనోహర్, ప్రవీణ్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవిక అంశాలను ప్రజల ముందు ఉంచాలి

- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వచ్చిన రాష్ట్ర మంత్రుల బృందం









నవతెలంగాణ-భూపాలపల్లి/ మహదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవిక అంశాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించి ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీని రాష్ట్ర నీటిపారుల పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తంమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కూడిన మంత్రుల బృందం రాష్ట్రస్థాయి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనార్థం జిల్లాకు వచ్చిన మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం,మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తు మొదలగు అంశాల పై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్‌సి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లో మేడిగడ్డ లోని ఒక పిల్లర్/పియర్ 1.256 మీటర్ల వరకు కుంగిందని, డ్యామేజ్ ఇంకా నిర్ధారణ జరుగుతోందని, ప్రస్తుతం కాపర్ డ్యాం నిర్మాణం జరుతోందని, ఈ నిర్మాణం అనంతరం మరమ్మత్తులు లేదా పునర్ నిర్మాణం చేయాల్సి ఉందని, కొత్త గేట్లు కూడా అమర్చాల్సి ఉంటుందని నిపుణుల కమిటీ సూచించిందని ఈఎన్‌సి తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయాంలో రూ.38వేల కోట్లతో 16.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రణాళిక రూపొందించారనానరు. రూ.11వేల కోట్లు సైతం ఖర్చు చేసామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టు ప్రణాళిక ను మేడిగడ్డ వద్దకు మార్చిందని, ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.95,000 కోట్ల ఖర్చు చేసిందని, దాదాపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పడిందని అన్నారు. కానీ మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ కావడం దురదృష్టమని అన్నారు. నాటి ముఖ్య మంత్రి, ఇరిగేషన్ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నోరు మెదపలేదని, ఎక్కడ రివ్యూ చేయలేదని,స్టేట్‌మెంట్ ఇవ్వలేదని అన్నారు. సిడబ్ల్యూసి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80 వేల కోట్లకు ఆమోదిస్తే ఇప్పుడు లక్ష నర కోట్లు వరకు ఖర్చు జరుగుతుందని అన్నారు. మేడిగడ్డ ఒక్కటే కాదని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా నష్టం జరిగిందని, వాటిని పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల పై జ్యూడిషల్ విచారణ చేపడుతామని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరానికి జాతీయ హెూదా సాధించడంలో విఫలమయ్యారని, ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా సాధించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగి పోవటం, నష్టం వివరాలు ప్రజలకి వివరించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గోదావరి జలాలతో భూపాలపల్లి పెద్దపల్లికి సాగు, తాగునీరు అందించాలని, మంథని ప్రాంతం పూర్తిస్థాయిలో నష్టపోయిందని ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముంపు ప్రాంతాలను ఆదుకోవాలని కోరారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్ట్ కట్టి ఉంటే తెలంగాణకు గ్రావిటీ ద్వారా సాగునీరు వచ్చి ఎంతో లాభం జరిగేదని అన్నారు. పంపు హౌస్ లలో నాణ్యత లేని మోటర్లును బిగించారని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని అన్నారు. అవసరం లేకున్నా 3వ టిఎంసి పనులు చేపట్టారని ఈ ప్రాజెక్టుకు వాడిన మోటార్లు మొత్తం అసెంబులేడ్ మోటార్లని, ఒక్కో మోటర్‌కు రూ. 4 వేల కోట్లు చెల్లించారని, నల్లగొండ జిలా కు సాగునీరందించే ప్రాజెక్టులపై చిన్న చూపు చూసారని అన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 148 మీటర్లకే ఒప్పందం చేసుకున్నారని, దీని వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని, చేపట్టిన నిర్మాణాలు నాణ్యత గా కట్టివుంటే ఈ సమస్య వచ్చి ఉండేదా అని ప్రశ్నించారు. 2022 ఏప్రిల్ 28 న మేడిగడ్డ బ్యారేజీలో సమస్య ఉందని, వెంటనే మరమ్మతులు చేసి ఉంటే ఇలా అయ్యేది కాదని అన్నారు. టెండర్లులలో చూపిన ఆసక్తి నాణ్యతలో కానీ మరమ్మతులు లో కానీ ఎందుకు చూపలేదని, వీటన్నింటిపైన సమాదానాలు చెప్పాలని అన్నారు. వరదలు వచ్చినపుడు స్టాప్ లాక్ గేట్లు ఎందుకు పని చేయలేదని, పని చేయకపోతే అందుకు సంబంధించిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ఉన్న నీటినే సక్రమంగా వాడలేనప్పుడు , మరి మూడో టీఎంసీ నీటి వినియోగానికి ఎందుకు నామినేషన్ లో పనులు మొదలు పెట్టారని అన్నారు. ఈ పనులలో టన్నెల్ కాదని ఆఘమేఘాల మీద పైపు లైన్‌లు పనులు చేశారనే అంశాల పై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.

అనంతరం మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ప్రదేశాన్ని పరిశీలించింది. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి 4.30 గంటలకు మంత్రుల బృదం అన్నారం బ్యారేజీ పరిశీలనకు బయలుదేరి అన్నారం బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు 4.46 నిమిషాలకు మంత్రుల బృందం చేరుకుంది. అన్నారం బ్యారేజీని పరిశీలించిన అనంతరం హైదరాబాద్‌కు సాయంత్రం 5 గంటల 18 నిమిషాలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌సి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఈఎన్‌సి మురళీదర్‌రావు, ఈఈ తిరుపతి రావు, తదితర అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలుకు కృషి : మంత్రి దుద్ధిళ్ల

- ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఎర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని ప్రజల నుండి ఆరు గ్యారెంటీల దరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 6 గ్యారెంటీ లను ప్రతి పేద వాడి ముంగిట్లోకి చేరడానికి ప్రజాపాలన కార్యక్రమం ఎర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కొలువైన నెల రోజులలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. గతంలో రైతు బంధు పథకం కింద అనర్హులకు లబ్ది జరిగిందని, వాటిని సరి చేసి క్షేత్రస్థాయిలో దున్ని సాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తామని అనానరు. వచ్చే పంట నుంచి ధాన్యం క్వింటాళ్లపై రూ.500 బోనస్ అందిస్తామని తెలిపారు. అర్హులైన మహిళలకు నెలకు రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, గ్రామ సర్పంచ్ విలాస్ రావు, తాసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి సతీష్‌తోపాటు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో చెరువుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని భారీ వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు మంత్రులను కోరారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం మేడిగడ్డ అన్నారం బ్యారేజ్‌ని పరిశీలించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ , పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, అప్పం కిషన్ మంత్రులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో 27జూలై 2023న ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా భూపాలపల్లి ఘణపురం చిట్యాల రేగొండ టేకుమట్ల మొగుళ్ళపల్లి శాయంపేట గోరుకొత్తపల్లి మండలాల్లో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న ఆయకట్టు చెరువుల పునరుద్ధరణ కోసం తక్షణ మరమ్మత్తుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. కొన్ని చెరువుల దగ్గర కచ్చితంగా రింగుబండ నిర్మించాలని కోరుతూ ఎప్పుడు లేని విధంగా 63 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం వల్ల నియోజకవర్గంలో 162 చెరువులు తెగిపోవడం, ట్యాంకులు కూడా దెబ్బతి న్నాయని తెలిపారు. ఆయకట్టు వాటి మరమ్మత్తులు తప్పనిసరిగా చేయాలని రబీ , యాసంగికి వరకు రైతుల పంటలకు నీళ్ల అందించాలని మరమ్మత్తులు చేయకపోతే రేపు రాబోయే వర్షాకాలంలో నీరు వధాగా పోతుందని ఇప్పటికే చెరువులో చుక్క నీరు కూడా లేకుండా పోయిందని రెండో పంటకు నిరులేక రైతులు లబోదిబో అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన భారీ నష్టాన్ని రైతులకు సత్వరంగా న్యాయం జరగడానికి ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరారు.

ప్రజాగొంతుక 'నవ తెలంగాణ'

- రాష్ట్ర మంత్రి శ్రీదర్ బాబు
- నవతెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరణ



నవతెలంగాణ-మహాదేపూర్

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ నవ తెలంగాణ దినపత్రిక ప్రజా గొంతుకగా నిలుస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని అంబటి పల్లి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నవ తెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ రాణిభాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, తాసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రవీంద్రనాథ్, సర్పంచ్ విలాసరావు, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు సుధాకర్, తిరుమల ప్రతాప్‌రెడ్డి, నవతెలంగాణ విలేకరి కాత్రేవుల లచ్చయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరణ

- పాల్గొన్న తాసిల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ -మహాముత్తారం

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దష్టికి తీసుకుని పోతు నవ తెలంగాణ దినపత్రిక, ప్రజా గొంతుకగా నిలుస్తుందని మహాముత్తారం తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నవతెలంగాణ-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేదల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

పేద ప్రజల అభివద్ధి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్క లబ్దిదారునికి అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచయాలన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం కష్టపడి పని చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని మహిళలకు పరిపూర్ణంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం, తహసిల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల కో ఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఎండి చోటే మియా, సర్పంచ్ గండ్ర ఆగమ రావు, ఉప సర్పంచ్ మల్లవేన రవి, నాయకులు సంపత్ రావు, భాస్కర్‌రావు, మాల భద్రయ్య సంగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

రైస్ మిల్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



మండలం లోని చాతరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ద్యాగల భద్రయ్య కు చెందిన రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, బుద్ధారం గ్రామ సర్పంచ్ గండ్ర ఆగమ రావు, ఉప సర్పంచ్ మల్లవెన రవి, మండల సీనియర్ నాయకులు సంపత్ రావు, మాల భద్రయ్య వంగపల్లి భాస్కర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు,

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు సన్మానం

జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా చిత్రా రఘు నియమించినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును శుక్రవారం సన్మానించారు. ఉమ్మడి జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నర్సింహారాములు సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పోతర్ల సతీష్, పీఆర్టీయూ భూపాలపల్లి మాజీ అధ్యక్షులు అన్న మహేందర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి : మస్జిద్ కమిటీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని గుడ్డుమీడియం పాఠశాలకు సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలని మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించారు. గత రెండు దశాబ్దాలుగా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉర్దూ మీడియం పాఠశాల లో అనేకమంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నతంగా ఇది గారిని ప్రస్తుతం పాఠశాలలు తెలుగు, ఉర్దూ కు సంబంధించిన ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, పాఠశాలలో బోధించాల్సిన వివిధ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల కు సరైన విద్య అందడం లేదని అలాగే పాఠశాలలో అరుగుదొడ్లు మూత్రశాలలు విద్యుత్ లాంటి మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు సరైన విద్య అందించడానికి కషి చేయాలని వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖురేషి, నాయకులు పాల్గొన్నారు



ఆశ్రమ వసతి గృహాల్లో మెనూ పాటించాలి

- అదనపు కలెక్టర్‌కు జీఎస్పీ వినతి



నవతెలంగాణ-వెంకటాపురం

గిరిజన వసతి గృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని మండలంలో శుక్రవారం పర్యటించిన అదనపు కలెక్టర్ పి శ్రీజకు జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర వినతిపత్రాన్ని అందజేశారు. వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు జాప్యం చేయకూడదు

నవతెలంగాణ-మంగపేట



దరఖాస్తులను అధికారులకు అందివ్వడంలో ప్రజలు జాప్యం చేయకూడదని తహశీల్దార్ భైరి వీటస్వామి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అకినేపల్లిమల్లారం, కత్తిగూడెం, బ్రహ్మణపల్లి, రామచంద్రునిపేట, కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం, కమలాపురం, పూరేడుపల్లి, గ్రామాల్లో సంబంధిత అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకున్నారు. బ్రహ్మణపల్లిలో తహసీల్దార్ వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని నిర్ణిత గడువులోపు అర్హులైన వారందరు ప్రజాపాలనలో దరఖాస్తులను సమర్పించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కర్నాటి శ్రీధర్, డీటీ మల్లేశ్వరరావు, మంతిని మమత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తుందని, అందులో భాగంగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వచ్చిన సందర్భంగా మండలంలోని అంబటి పల్లి గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు కతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజల ఓట్లతో నేడు మంత్రిగా ఉన్నానని, వారి రుణం తీర్చుకోలేని దని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను రూపొందించిందని అన్నారు. గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంత ప్రజలకు నష్టం తప్ప జరిగిన లాభం లేదని అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును విస్మరించిందని అన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు చాలా నష్టం జరిగిందని అన్నారు. రానున్న సంవత్సర కాలంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ రాణిబాయి, సర్పంచ్ విలాస్‌రావు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ టీ షర్టులను పంపిణీ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-గణపురం



మండలం లోని ధర్మారావుపేట గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పోతుల ఆగమ్మ ఆధ్వర్యంలో కెసిఆర్ టీషర్ట్ లు గ్రామ యువకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల రాజకుమార్, వార్డ్ సభ్యులు కేశెట్టి ప్రకాష్,గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు పోతుల విజేందర్, ఆకుల రవీందర్, పూజారి విజయ భాస్కర్, పాలకుర్తి సుభాష్,బేతి రవీందర్ రెడ్డి, మాట్ల ప్రేమ్ కుమార్,గంపల సురేష్, కడారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు



గ్యాస్ పైప్ కొంటేనే..

ఈ కేవైసీ చేస్తా...!

- భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడి అరాచకం
- తప్పని పరిస్థితుల్లో రూ.200 వెచ్చించి కొంటున్న వైనం

నవతెలంగాణ-గణపురం

రూ.200తో గ్యాస్ పైప్ కొంటేనే ఈ కేవైసీ చేస్తామని ప్రజలను మోసం చేస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడి అరాచకంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చేసేదేమీ లేక రూ.500కు గ్యాస్ వస్తుందని ఆశతో 200 రూపాయలతో గ్యాస్ పైప్ లైన్ కొనుగోలు చేసి ఈ కేవైసీ చేసుకుంటున్న సంఘటన ఘనపురం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం రూ.500 కే గ్యాస్ ఇస్తామని చెప్పడం... అప్పటికే గ్యాస్ ఏజెన్సీలో ఈ కేవైసీ చేసుకోవాలనే నిబంధనలు ఉండడంతో ఈ కేవైసీ కోసం ఘనపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు ఈ కేవైసీ కోసం బారులు తీరుతున్నారు. మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ షాపు ఉండడంతో ప్రజలు పనులు వదులుకొని ఈ కేవైసీ కోసం బారులు తీరుతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న భారత్ గ్యాస్ నిర్వహకుడు ఒక్కొక్కరి వద్ద ముక్కు పిండి 200 రూపాయలు ఇచ్చి గ్యాస్ పైప్ కొనుక్కోవాలని, లేకుంటే ఈ కేవైసీ చేయమని చెప్పడంతో ప్రజలు చేసేదేమీ లేక గ్యాస్ పైప్‌ను కొనుగోలు చేస్తున్నారు

భారత్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి



భారత్ గ్యాస్ కోసం ఈ కేవైసీ చేసుకోవాలంటే రూ.200తో పైపు కొంటేనే కేవైసీ చేస్తానని చెబుతున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి. తాను తన భార్య భారత్ గ్యాస్‌లో ఈ కేవైసీ చేసుకునేందుకు రాగా బారులు తీరిన జనం ఉన్నారు. ప్రతి ఒక్కరికి 200 రూపాయలతో పైప్ లైన్ కొంటేనే ఈ కేవైసీ చేస్తామని చెపుతున్నారు. 17 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు బారులు తీరుతూ ఇబ్బంది పడుతున్నారు. కొందరు 200 రూపాయలు తెచ్చుకోలేక గంటల తరబడి క్యూ లైన్ లో నిల్చుని తీరా 200 లేక ఇంటికి వెనుదిరిగి వెళ్తున్న పరిస్థితి. గ్యాస్‌పైప్ కొనాలొంటూ రూ.200 వసూలు చేస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి.

: కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్

వచ్చే నెల 5న సమావేశం : తుడుందెబ్బ

నవతెలంగాణ -తాడ్వాయి



వచ్చేనెల జనవరి 5వ తేదీ శుక్రవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో తుడుందెబ్బ విస్తతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నూతన తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు నిర్వహించనున్నట్లు అందరూ హాజరు కావాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గౌరబోయిన మోహన్ రావు మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసి చట్టాలు పగడ్బందీగా అమలు చేయాల న్నారు. మేడారం ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర అని ఆదివాసీలందరూ ఆదివాసి సంప్రదాయాల ప్రకారం జాతరకు సహకరించా లని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ మేధావులు, ఆదివాసి విద్యార్థి సంఘాలు, ఆదివాసి మహిళా సంఘాలు ప్రతి ఆదివాసి తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. నూతన తుడుం దెబ్బ మండల అధ్యక్షులు ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.

మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా చేర్ప రవీందర్ ?

నవతెలంగాణ -తాడ్వాయి



ఆసియా లోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా మేడారం పరిసర గ్రామం అయిన ఊరట్టం గ్రామంకు చెందిన చేర్ప రవీందర్‌ను నియమించే అవకాశం ఉంది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అనుచరుడుగా పని చేస్తు ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మానేజ్మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్, కాకతీయ యూనివర్సిటీలో న్యాయ విద్యలో చేర్ప రవీందర్ ఉన్నత చదువులు చదివారు. ఆయన తండ్రి చేర్ప రామస్వామి 2003లోనే టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా, బాబాయి చేర్ప జగన్నాథం 2006-11 వరకు ఊరట్టం(మేడారం) గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా చేసారు. సీతక్క ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి గత 20 సంవత్సరంల నుండి అనేక ఒడిదొడుకులు ఎదురైనా రాజకీయ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని సీతక్క చూపిన దారిలో నడిచారు. పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమం విజయవంతం కావడంలో కృషి చేసారు. ములుగు జిల్లా లోనే కాంగ్రెస్ పార్టీకి సీతక్క యువసేన పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేయడం, ఆ తర్వాత మండలంల వారీగా, గ్రామపంచాయతీల వారీగా, సుమారుగా 200 గ్రూప్‌లు తయారు చేసి సీతక్క సమాచారం, పార్టీ కార్యక్రమాలు తెలిసేవిధంగా కృషి చేస్తున్నాడు. అప్పటి అధికార పార్టీ నుండి ఎన్ని బెదిరింపులు వచ్చిన ఎక్కడ కూడా భయపడకుండా రాజిపడకుండా ప్రతి రోజు మీడియా లో ఉంటూ ప్రభుత్వం చేసే తప్పులు ఎత్తిచూపుతూ ప్రశ్నించే గొంతుకగా ఉండి ప్రత్యేక గుర్తింపు పొందారు.

ఉపాధి హామీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతి

నవతెలంగాణ-మహదేవపూర్



ఉపాధి హామీ చట్టం కింద గత 18 ఏండ్లుగా పనిచే స్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఉపాధి హామి అమలుకు మండలస్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్ కమ్ అకౌంట్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ ను 2006లో నియమించారని అన్నారు. నాటి నుంచి నేటి వరకు చాలీచాలని వేతనాలతో సర్వీసు పూర్తి చేసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో సుమారు 18 రకాల శాఖల సమన్వయముతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములమై పనిచేస్తున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేని ఫెస్టో -2023 ఎన్నికల హామీ ప్రకారం తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సంబంధించిన మంత్రి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధిహామి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కే రమేష్ ఏపిఓ శ్రీకాంత్, ఈసీ, జేఏసీ మెంబర్లు శ్రీనివాస్ అన్నయ్య,షారుక్‌ఖాన్, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్ మధుకర్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రాజబాబు, సంపత్, అజ్మత్ తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భరోసా కేంద్రంలో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా ఎస్పి గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని భరోసా కేంద్రంలో సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసేందుకు తగిన మహిళా అభ్యర్థిల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం శుక్రవారం తెలిపారు. మహిళ భద్రతా విభాగం ప్రతినిధులు ప్రకటించడం జరిగిందని, ఒక సంవత్సరం కాలవ్యవధి కొరకు ఒక కౌన్సిలర్, ఒక సపోర్ట్ పర్సన్, ఒక లీగల్ సపోర్ట్ అధికారి, ఒక రిసెప్షనిస్ట్, ఒక మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఏఎన్ఎం) ఉద్యోగ నియామకాలకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్ ఉద్యోగానికి ఎంఎస్సి సైకాలజీ, ఎంఏ సైకాలజీ, ఎంఎస్డబ్ల్యూ, 2,సపోర్ట్ పర్సన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంఎస్డబ్ల్యూ, చైల్డ్ డెవలప్మెంట్, సైకాలజీ విభాగంలో మాస్టర్స్ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎల్ఎల్బి, ఎల్ఎల్యం పూర్తి చేసి వుండాలన్నారు. రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి - గ్రాడ్యుయేట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని అన్నారు. మరేదైనా అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఏఎన్ఎం) ఉద్యోగానికి బీఎస్సి నర్సింగ్, జీఎన్ఎం(జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరి), ఏఎన్ఎం (సహాయక నర్సు, మిడ్‌వైఫ్) ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థినులు బయోడేటా, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, అనుభవం సర్టిఫికెట్స్ త్రీఅ https://womensafetywing.telangana.gov.in/careers వెబ్ సైట్ ద్వారా 15 రోజుల లోగా దరఖాస్తులు పంపిం చాలన్నారు.

బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలం లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికల ప్రాజెక్ట్ నగర్‌ను శుక్రవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న పాఠశాలలో సైన్స్ ల్యాబ్, టాయిలెట్ బ్లాక్‌లు, కాంపౌండ్ వాల్ మరమ్మతు పనుల స్థితిగతులపై వార్డెన్‌ను ఆరా తీసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిని ఫోన్‌లో ఆదేశించారు. మొత్తం గ్రేడెడ్ వర్కర్లు , కంటింజెంట్ వర్కర్ల లభ్యత, డ్యూటీ సమయంలో పాఠశాలలో వారి ఉనికిని డిప్యూటీ వార్డెన్‌తో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కుక్‌లను ఆదేశించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వంటగదిలో వండిన ఆహారాన్ని పరిశీలించి మార్గదర్శకాల ప్రకారం మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జీసిసి సామాగ్రి, సంస్థ పెట్టిన ఇండెంట్ ప్రకారం సరఫరా చేస్తున్నారా అని డిప్యూటీ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా స్టాక్ రిజిస్టర్ నిర్వహిం చాలని ఆదేశించారు. పాఠశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, మిషన్ భగీరథ నీటి సరఫరాపై వార్డెన్‌ను అడిగి తెలుసుకుని ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను సక్రమంగా నిర్వహించాలని వార్డెన్‌ను ఆదేశించారు. విద్యార్థులతో సంభాషించి, యూనిఫాంలు, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, స్వెటర్లు మొదలైన వాటి సరఫరాపై ఆరా తీసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతం మాదిరిగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీ మెటీరి యల్ అందించాలని అన్నారు.

శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధి బంజర ఎల్లాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన కొట్టెం సమ్మయ్య దశదినకర్మ నిమిత్తం మంగపేట మండలంకు చెందిన శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ అధ్యక్షులు బాడిషా నాగ రమేష్ రూ.4 వేల ఆర్థిక సహాయం అందించారు. పేద కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం పెద్దమనిషి బెల్లంకొండ రోశయ్య, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమల సమ్మయ్య గౌడ్, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాలి కన్నయ్య గ్రామ ఆదివాసి నాయకులు పూణెం లక్ష్మీనారాయణ, తోలెం మంగన్న, ఈసం విజయ్ కుమార్, నాలి సురేష్, పూణెం సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన రావుల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న శ్రీ రామ కష్ట సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ శుక్రవారం జరిగిన వెంకటేశ్వర్లు దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మల్లూరు ఆలయ చైర్మన్ నూతలకంటి ముకుందం,ఎర్రంగాని మోహన్ రావు,బోలా శశిధర్, మహిళా అధ్య క్షురాలు ఎగ్గడి మమత, బండి జయమ్మ,బండి ఉమా, శివరాత్రి వెంకన్న ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆది నారాయణ,మునిగెల మహేష్,మునిగెల నరేష్ ,మండల సంతోష్,ఇందారపు రమేష్,మంచర్ల వంశీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-రేగొండ



రేగొండ, గోరికొత్తపల్లి మండలంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోరుకొత్తపల్లి మండలాల్లోని చెన్నాపూర్, సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లి, గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని రేగొండ స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్ హాజరై పరిశీలించారు. రేగొండ మండలంలోని రాయపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా సామ్యూల్ హాజరై ప్రజా పాలనపై అధికారులకు సలహాలు సూచనలను ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజా పాలన దరఖా స్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి విజయ ముత్యం, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తాసిల్దారులు సత్యనారాయణ స్వామి రవికుమార్, వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, రేగొండ ఆర్ ఐ బొట్ల నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు పత్తి కొనుగోలు నిలిపివేత

ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి వి సుచిత్ర

నవతెలంగాణ-ములుగు



ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి సుచిత్ర తెలిపారు.ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు జిన్నింగ్ మిల్లులలో పత్తి విలువలు అధికంగా ఉన్నందున, ప్రభుత్వ సాధారణ సెలవులు ఉన్నందున ఈనెల 31 వ తేదీ నుండి 2024 జనవరి 4వ తేదీ వరకు సిసిఐ వారు పత్తి కొనుగోలు చేయమని సిసిఐ ఇన్‌చార్జి తమకు లేఖ ద్వారా శుక్రవారం తెలిపారని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి వి సుచిత్ర తెలిపారు. రైతులు గమనించి పత్తిని మిల్లుల వద్దకు తరలించరాదని తెలిపారు. తిరిగి జనవరి 5శుక్రవారం కొనుగోలు ప్రారంభం అవుతుందని తెలిపారు. పత్తి రైతులు ఇబ్బందులకు గురికాకుండా సహకరించాలని ఆమె కోరారు.

మమ్మద్ గౌస్‌పల్లికి చేరిన శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలు

నవతెలంగాణ- ములుగు



జిల్లాలోని మల్లంపల్లి మండలం మమ్మద్‌గౌస్‌పల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి అక్షింతలను శుక్రవారం గ్రామానికి తీసుకువచ్చారు. జనవరి 22న అయోధ్య లో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ అక్షింతలను గ్రామంలో ప్రతి కుటుంబానికి అందించాలనే ఉద్దేశంతో శ్రీ సీతారాముల కల్యాణ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామానికి డబ్బు చప్పులతో తీసుకువచ్చి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్, కటాక్షపూర్ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, వార్డు సభ్యులు గాజుల రాజన్న,కమిటీ సభ్యులు శ్రీధర్, అవినాష్,రమేష్, రాజు, కష్టారెడ్డి, రాజ్ కుమార్, రవి, సంతోష్, లు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను చింపుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు వర్గాలుగా ఏర్పడి ఫ్లెక్సీలను చింపుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రానికి విచ్చేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కూడిన ఫోటోలను స్థానిక నాయకులు ఫ్లెక్సీలను రోడ్డు కిరువైపులా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఓవర్గానికి చెందిన కార్యకర్తలు తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను ఫోటోలు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి ఫ్లెక్సీలను తొలగించారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన కొందరు వ్యక్తులు రాత్రి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల నాయకుల ఫ్లెక్సీలను చింపేశారు. విషయాన్ని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. దీంతో మండలంలో గొడవతో గ్రూపు తగాదాలకు బీజం వేసినట్లేనని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. మండలంలోని కొందరు నాయకులు ముందు చూపు లేకుండా కార్యకర్తల పట్ల తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తున్నారు. దీంతో రానున్న రోజుల్లో ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారనుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ చిన్న చిన్న గొడవలు చిలికి చిలికి గాలివానగా మారి రానున్న ఎంపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు గతంలో టిఆర్ఎస్ కు సపోర్ట్ చేసి మా ఎమ్మెల్యే గెలవడంతో చాటు మార్గంగా కాంగ్రెస్ నాయకులను కలిసి ఎమ్మెల్యే వస్తున్న క్రమంలో ఫ్లెక్సీలలో తమ ఫోటోలు కాకుండా వారి ఫోటోలు వేసుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా స్థానికంగా ఉంటూ గండ్ర సత్యనారాయణరావు ఓటమిలో గెలుపులు వెన్నుదన్నుగా ఉంటూ అన్ని భరించామని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని వ్యక్తులు వచ్చి ఫ్లెక్సీలు వేసుకుంటే మేం తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. మండల కమిటీకి టౌన్ కమిటీకి ఎలాంటి స్థానిక కార్యకర్తలకు సంబంధం లేకుండా ఏర్పాటు చేయడాన్ని మేము ఖండించామని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఇతరులతో కుమ్మక్కై తమ ఫ్లెక్సీలను చింపేశారని అన్నారు. దీనిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన తమపై కొందరు నాయకులు పెత్తనం చెలాయిస్తే ఊరుకునేది లేదని మండల కేంద్రానికి చెందిన స్థానిక నాయకులు హెచ్చరించారు.



వాహనం ఢీకొని బాలికకు గాయాలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జీపు ఢీకొని మూడేళ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రొయ్యూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీకాంత్ తన మూడేళ్ల కూతురైన రిశ్వితతో కలిసి తమ దగ్గరి బంధువైన గాంధీనగర్ కు చెందిన మర్రి బిక్షపతి ఇంటికి శుభకార్యానికి హాజరయ్యారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం గాంధీ నగర్ లోని కిరాణా షాప్ వద్దకు వచ్చి వెళ్తున్న రిశ్వితను జీపు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి వెంటనే బాలికను చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. బాలిక బంధువులు శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



గెలిచిన వారికంటే ఓడిపోయిన వారిపై బాధ్యతలు ఎక్కువ ఉంటాయి

- ఓటమి నుండి పాఠాలు నేర్చుకుని మరింత ఉత్సాహంతో పనిచేస్తాం
- టీఎస్ యుఎస్ రాష్ట్ర నాయకులు కామెర గట్టయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం- హెచ్ఎంఎస్ సంఘాలకు వచ్చిన ఓట్లు మమ్మల్ని కంగతీయలేవని, ఓటమి నుండి పాటలు నేర్చుకొని రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని టీఎస్ యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దఫా సింగరేణి ఎన్నికల్లో గుర్తింపు, ,ప్రాతినిధ్య సంఘాలుగా ఎన్నికైన సంఘాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి కార్మికులకు వరాల జల్లులు కురిపించి గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాలు గా అధికారంలోకి వచ్చిన సంఘాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి పనిచేయాలన్నారు. కార్మిక వర్గం మన్ననలు పొందే విధంగా వారి పరిపాలన కొనసాగాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల తో వారి నడవడిక ఉంటే కార్మిక క్షేత్రంలో ఎండగతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల మూలంగా మూడు నెలలుగా మెడికల్ బోర్డు పెండింగ్ లో ఉందని, నూతనంగా ఏర్పడిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టీయు సి సంఘం తమ తమ మేనిఫెస్టోలో పెట్టుకున్న విధంగా ఎలాంటి దోపిడీ లేకుండా డివిజన్ల వారి గా మెడికల్ బోర్డు పెట్టాలని, మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్ల బండి బాబు, ఎరెంటి శ్రీధర్, కే లింగన్న, ఎండీ సాజిద్, మధుకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మానస పుత్రిక భవిష్యత్తు ఏమిటి?

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-మహాదేవపూర్



గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కెసిఆర్ మానస పుత్రికగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు ఏమిటి అని రాష్ట్ర రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ అన్నారం బ్యారేజీని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు నిర్మిం చిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎంత నీరు లిఫ్ట్ చేశారు.. రైతాంగానికి ఎంత నీరు ఇచ్చారు.. ఎంత నీటిని దిగువకు వదిలారు.. దీంతో వచ్చిన కరెంటు బిల్లు ఎంత ? ఏరియా పారకం పెరిగింది ఎంత ఢిల్లీకి సంబంధించిన సాంకేతిక నిపుణులు ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రాజెక్టు భవిష్యత్తులో పనిచేస్తుందా లేదా అని తెలియాల్సి ఉందన్నారు. ఇదే కాకుండా రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చడానికి కుట్ర కోణం దాగి ఉందని పోలీసులకు పిటిషన్ ఇచ్చారని అన్నారు. కొన్ని రోజుల తర్వాత ఇందులో ఎలాంటి కుట్ర లేదని తేలిందని అన్నారు. నిర్మాణ సమయంలో పక్షుల ద్వారా ప్రజలను తీసుకువచ్చి హడావుడి చేశారని నేడు ప్రయోజనం లేకుండా ఉందని భవిష్యత్ పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారడం దురదృష్టకరమని అన్నారు ప్రపంచంలో ఇంత గొప్ప సిమెంట్ నిర్మాణం లేదని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ప్రస్తుతం రైతాంగానికి దీని ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో తెలుసుకునే ప్రయోజనకరంగా మార్చితే బాగుంటుందని అన్నారు. ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు సంబంధించిన 350 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతులందరికీ రైతు భరోసా వర్తింప చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



రైతులందరికీ రైతు భరోసా వర్తింప చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కోటగడ్డ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద 1953- 54లో అప్పటి ప్రభుత్వం వ్యవసాయ అభివద్ధి పేరుతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రైతుల్ని రమ్మని ప్రకటన చేసి దాని ఆధారంగా వేలాది మంది రైతులు గోవిందరావుపేట మండలంలోకి రావడం జరిగిందని, దాదాపు మూడు తరాల నుండి ఇక్కడ అనేకమంది పేద రైతులు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారికి గత ప్రభుత్వంలో రైతు పట్టాలు లేక రైతుబంధు రాక, బీమా వర్తించక ఏజెన్సీలో అనేకమంది గిరిజనేతర పేద రైతులు ఎలాంటి హక్కులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బ్యాంకు రుణాలు రాక, ప్రైవేట్ అప్పులు తెచ్చుకొని ఇబ్బంది పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింప చేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చిందన్నారు. ఏజెన్సీలో కాస్తు కబ్జాలో ఉన్న రైతులందరికీ ప్రభుత్వం రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీలో రైతులందరినీ దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏనుగు శేఖర్ రెడ్డి, మట్ట సోమిరెడ్డి, పోతరాజు కృష్ణ, కొత్త సంజీవరెడ్డి, పుసులూరి రాంబాబు, నిడుమోలు రామయ్య, ఏనుగు యాదిరెడ్డి, మట్ట వెంకట పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రుల బృందం శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ అన్నారం బ్యారేజీని సందర్శించింది. ప్రాజెక్టు లోపాలు, తలెత్తుతున్న సమస్యలను పరిశీలించారు. మంత్రుల పర్యటన అనంతరం తిరిగి సాయంత్రం హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు వీడుకోలు పలికారు.

నవతెలంగాణ-మహాదేవపూర్

గంజాయి తరలించే ముఠా అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు



ప్రభుత్వ నిషేధిత గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్న సంఘటన వాజేడు మండలంలోని జగన్నదపురం వై జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. శుక్రవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బంది తో వాహన తనిఖీలు చేపట్టారు. ఒక కారు నాలుగు బైక్ ల పై 4కేజీల గంజాయి తరలిస్తు ముఠా సభ్యులు పట్టుబడ్డారు. మొత్తం 14 మంది పై కేసు నమోదు చేసి, వారి నుంచి రూ.4,43,000విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నట్లు వెంకటాపురం సీఐ కుమార్ వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదా ర్థాలు సరపరా చేసినా వినియోగించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అవమానభారంతో వివాహిత ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-పర్వతగిరి

భూ తగాదా విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో అసభ్యపదజాలంతో దూషించారని మనస్థాపానికి గురైన ఓ వివాహిత మహిళ క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని రోళ్లకల్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూ వివాదం విషయంలో రోళ్లకల్ గ్రామానికి చెందిన నాగపురి లింగం, ఆయన సతీమణి నాగపురి అరుణలు ఈనెల 27న మడ్డి రజిత ఇంటికి వెళ్లి అసభ్యపదజాలంతో దూషించారు. దీంతో తీవ్ర అవమానభారంతో మనస్థాపానికి గురైన రజిత తన ఇంట్లోని వ్యవసాయ పనులకు ఉపయోగించే మోనోక్రోటోఫాస్ పురుగుల మందును సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది.

ఈ విషయంపై బాధితురాలి సోదరుడు సోల్తి రాజు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి ఘటనకు కారకులైన నాగపూరి రాజు, నాగపూరి అరుణలను అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. చెప్పారు.

పరిశ్రమలను సందర్శించిన ఏకశిల విద్యార్థులు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం రాంపూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వ్యవసాయ, ఖనిజ, రబ్బరు పరి శ్రమలను మడికొండ ఏకశిలా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ దీపక్ కుమార్‌లు మాట్లాడుతూ వరంగల్లో స్థాపించబడిన పలు పరిశ్రమలలో తయారవుతున్న వస్తువుల తయారీని, యంత్రాల పనితీరును విద్యార్థులకు తెలియజేయడానికి పరిశ్రమలను చూపించడం జరిగిందన్నారు.

ప్రతి విద్యార్థి స్వయంగా అనుభవపూర్వకంగా పరిశ్రమలో తయారయ్యే వస్తువులను చూసి నేర్చుకుంటారని, క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థులకు సామాజిక విలువ పెరుగుతుందన్నారు.

దళితులకు ఉచిత మీటర్లు ఇప్పిస్తాం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-గీసుకొండ

దళితులు ఆందోళన చెందవద్దని అవసరమైతే అర్హులైన దళితులకు ఉచిత మీటర్లు ఇప్పిస్తామని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్‌లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని దరఖాస్తుల స్వీకరణకు ప్రజలకు అందిస్తున్న సేవలను ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో రెండు హామీలైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ బస్సు సౌకర్యం,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు పథకం అమలు చేయడం జరిగినదని అన్నారు. 6 గ్యారంటీలలో మిగిలినవి అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ప్రాథమికంగా సమాచారాన్ని అధికారులు సేకరించడం జరుగుతుందని, అంచలంచలుగా 100రోజులలో ప్రారంభించి అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమా గాని సౌజన్య, తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,ఎంపీడీవో ఎస్.వీరేశం ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్, చాడ కొమురా రెడ్డి, మండల కార్యదర్శులు కూసం రమేష్, కక్కేర్ల సుభాష్ పాల్గొన్నారు.

పారామెడికల్ కోర్సులకు మొదటి విడత కౌన్సిలింగ్ పూర్తి

నవతెలంగాణ-మట్టెవాడ

2023 24 విద్యా సంవత్సరానికి గాను కాకతీయ మెడికల్ కళాశాలలో వివిధ పారామెడికల్ కోర్సులలో సీట్ల భర్తీ కోసం ఈనెల 28, 29 తేదీలలో విద్యార్థులకు కాకతీయ మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 266 సీట్లకు గాను 176 సీట్లను భర్తీ చేసినట్లు కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్దాస్ తెలియజేశారు. మిగిలిన 90 సీట్లకు తదుపరి కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. 90సీట్లకు సంబంధించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తదుపరి కౌన్సిలింగ్ కోసం పత్రిక ప్రకటన ద్వారా తెలియపరుస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

నేటి 'ప్రజాపాలన'కు ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని సికె తండా, దౌలత్ నగర్,కల్లెడ గ్రామాల్లో రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు హాజరు కానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో ప్రతి దరఖాస్తును పరిశీలించిన అర్హత ఆధారంగా ప్రభుత్వ పథకాలు ధరిచేరేలా నమోదు చేసుకోని ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయా ధికారి ఉషాదయాల్ అన్నారు. మండలంలోని మహబూబ్‌నాయక్‌తండాలో శుక్రవారం సర్పంచ్ మాలోతు పూర్ణ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభకు డీటీ రవి, పిఆర్ ఏఈ రాజ్‌కుమార్, సూపరిండెంట్ జానకీదేవి హజరై గ్రామ సభలో దరఖాస్తులను మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయధికారి ఉషాద యాల్ పరిశీలించారు. ప్రతిదరఖాస్తును సంబంధిత కౌంటర్‌లో తీసుకుని అట్టి దరఖాస్తులను రిజిష్టర్లలో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మండలం లోని గొల్లపల్లిలో సర్పంచ్ మాలోతు విజయ వెంకన్న అధ్యక్షతన జరిగిన ప్రజా పాలనలో దరఖాస్తులను తహసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ హతిరామ్, ఎస్సై జానీపాష తీసుకున్నారు.

ద్వితీయ పుష్కర కుంభాభిషేకం

నవతెలంగాణ-నర్సంపేట

అయ్యప్ప దేవాలయంలో సహస్ర కలశములతో మహా ద్వితీయ పుష్కర కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయ సేవల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా రజనీ ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో సహస్ర కలశములతో మహా ద్వితీయ పుష్ప కుంభాభిషకం వేద పండింతులు శ్రీమాన్ సీ.వెంకటేష్ శర్మ నేతృత్యంలో చేపట్టిన ఈ ఉత్సవంలో ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 44వ మహా అన్నదాతలు వంగేటి గోవర్ధన్ పద్మ, మునగేటి శ్రీకాంత్ దీప, నాగమల్లి రణధీర్ శ్రీదేవి, మచ్చిక మహేష్, స్రవంతి, శమన్వీ, పెద్ది శ్రీధర్ మాదవి, డాక్టర్ దొడ్డ సాయి బాబా సాయి, సుప్రిచిత సా మల సందన బాబు, రాధిక, గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు జయశ్రీ, పాలవెల్లి వరుణ్ కుమార్, డాక్టర్ పీ.గోపాల్ భారతి, డాక్టర్ కే.రాజేశ్వరావు ఉజ్వల తదితర ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

రూ.2లక్షల బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాని కి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రూ.2లక్షల బీమా చెక్కును అందజే శారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్యాల యంలో చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ సురేష్ అనే బీఆర్ఎస్ కార్యకర్త విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు.ఈ మేరకు అతని కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, గోనె యువరాజు, బండి రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలనే సాగు చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

యాసంగి పంట కాలంలో రైతులు పంటల సాగులో ఆరుతడి పంటలనే సాగు చేసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యనిర్వాహణ ఇంజనీర్ కోటగిరి నారాయణ కోరారు. ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా స్టేజ్ 1లో నీటి విడుదల చేపడుతామని, నీటి లభ్యత తక్కువైన కారణంగా యాసంగి పంటలకు సరిపడా నీరందించడం సాధ్యపడదన్నారు. శ్రీరాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్లు, రిజర్వయర్లలో నీటి లభ్యత లేని కారణంగా చివరి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందించడం వీలుకాలేనందున నీటిని పొదుపుగా పంటలకు వాడుకోవాలన్నారు.

కాలువల ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీరు ఇచ్చే అవకాశం లేనందున కాల్వ చివరి భూముల రైతులు బావులు, బోరు బావుల నీటిపై మాత్రమే ఆధారపడి ఆరుతడి పంటలను మాత్రమే సాగుచేసుకునేలా రైతులు సహకరించాలని కోరారు.

ప్రజా సంక్షేమం కోసమే... ప్రజాపాలన : ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని దబ్బీర్‌పేటలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. 2023 శాసనసభ ఎన్నికలలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం అని గుర్తు చేశారు. అందులో భాగంగానే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించారని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి, ఇచ్చిన హామీ మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారంటీల ఫైలు పైన చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఎటువంటి రోగాన్ని అయినా పది లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో ట్రీట్మెంట్ చేసే వసతులను ప్రభుత్వ హాస్పటల్లో ఏర్పాటు చేశామని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా బుడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని అన్నారు. ఇందిరమ్మ చేసిన వాగ్దానం ప్రకారం ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అమలు అవుతాయని అన్నారు.

ఆరు గ్యారంటీల పథకాల అమలకై ప్రజలు ఆందోళన చెందొద్దని ఇచ్చిన దరఖాస్తులు పూర్తిచేసి గ్రామపంచాయతీలో అందించాలని ప్రజలను కోరారు. దరఖాస్తు స్వీకరణకు అందుబాటులో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, పలు అధికారులు ప్రభుత్వం ఏర్పాటు చేశారని అన్నారు. కుటుంబానికి, రేషన్ కార్డు ఉన్నవారికే దరఖాస్తు కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి నివాసానికి దరఖాస్తు అందించాలని అధికారులను వారు కోరారు. ఆరు గ్యారెంటీ పథకాలను పార్టీలకు అతీతంగా మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసి ఇందిరమ్మ పాలన అంటే ఆదర్శమైన పాలనగా చూపిస్తామని అన్నారు. నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రజా పాలకునిగా కాకుండా ప్రజా సేవకునిగా పనిచేస్తానని అన్నారు. మేము ప్రజల కోసం పని పనిచేస్తాము పరిపాలనలో ప్రజలే ముఖ్య పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాని, ఆర్ఐ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, ఎంపిటిసి బట్టు శంకర్, గ్రామ సర్పంచ్ బానోతు నీల రాజు తదితరులు పాల్గొన్నారు.

అతివేగంతో ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు







- పదిమంది వ్యవసాయ కూలీలకు గాయాలు
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

అతివేగంతో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఆటోను ఢీకొనడంతో పదిమంది కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన వర్ధన్నపేట మండలం అంబేద్కర్ గ్రామ శివారులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మట్టపల్లి సురేష్ ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం ఆటోలో ఇల్లంద గ్రామం నుండి మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలను తీసుకొని ప్రయాణిస్తుండగా అంబేద్కర్ నగర్ గ్రామ శివారులో రెడ్డిపాలెం నుండి వర్ధన్నపేట వైపు వస్తున్న హనుమకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంతో ఆటోను ఢీకొట్టడంతో కూలీపనులు చేస్తూ జీవనంసాగించే వ్యవసాయ కూలీలు పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. రెడ్డిపాలెంగ్రామానికి చెందిన పాలకుర్తి రాజు అనే వ్యక్తి వెంటనే 108 కు, పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయాలైన క్షతగాత్రులను 108 సహాయంతో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ తరలించారు.

ప్రమాదంలో గాయపడిన కూలీలు వీరే...

ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టడంతో ఇల్లంత గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు నీలం అంజమ్మకు కంటిబొక్క విరిగాయి, పిట్టల యాదమ్మకు కాలు విరిగింది. నీలం కోమల, మిట్టపల్లి సంధ్య, సుంకరి విజయలకు తలపైన బలమైన గాయాలు, కొలిపాక మంజులకు నడుముపై దెబ్బలు, డ్రైవర్ మట్టిపెల్లి సురేష్‌కు చేయి విరిగింది. మడిపెల్లి రజితకు కాలు దెబ్బలు, కళ్యాణికి చేయి విరగగా సుంకరి శిరిషకు స్వల్పగాయాలైనట్లు వర్ధన్నపేట ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించి వైద్యులచే వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధితులు మిట్టపల్లి సంధ్య ఫిర్యాదు మేరకు అనుమకొండ డిపోకు చెందిన టీఎస్ 03యుబి 9235 (హెయిర్‌బస్)పై కేసు నమోదు చేసి దర్యాప్తు తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

వర్ధన్నపేట మండలంలోని బండవుతాపురంలో నిర్వహించిన ప్రజాపాలనలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు వెళుతున్న క్రమంలో మార్గ మధ్యలో రెడ్డిపాలెం సమీపంలో ఆర్టీసీబస్ అదుపుతప్పి ఆటో ఢీకొనగా క్షతగాత్రులైన వారు ఇల్లంద గ్రామానికి చెందిన రోజు వారి వ్యవసాయ కూలీలు అని తెలుసుకొని క్షతగాత్రులను పరామర్శించే వివరాలు తెలుసుకొని 108 అంబులెన్స్ లో ఎక్కించి వర్ధన్నపేట, ఎంజిఎం హాస్పిటల్ కి తరలించారు. హాస్పిటల్ సూపర్డెంట్ తో మాట్లాడి క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. క్షతగాత్రుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

దరఖాస్తుల కొరతతో 'అభయహస్తం' ఆగమాగం





నవతెలంగాణ-సంగెం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ప్రజాపాలన' కార్యక్రమం అములులో ఆదిలోనే 'అభయహస్తం'కు ఆటంకాలు ఎదురవుతున్నాయి. దరఖాస్తుల కొరతతో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సమాధానాలు చెప్పలేక ఇబ్బందులు పడుపడుతున్నారు. కొందరు అధికారులు, జిరాక్స్‌లు వాడవద్దని మరికొందరు వాడవచ్చని చెబుతుండడంతో ప్రజల్లో అయోమయం నెలకొంది. గ్రామాల్లో ఇళ్ల సంఖ్య ఆధారంగా దరఖాస్తులు గ్రామాలకు చేరగా రేషన్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబం, రేషన్‌కార్డులు లేనివారు సైతం దరఖాస్తు చేసుకునేందుకు ఉత్సాహం చూపడంతో దరఖాస్తు ఫారాలు సరిపోలేదు. దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. సంగెం మండలంలో ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజల దగ్గర నుండి 6 గ్యారంటీ పథకాల అర్జీ పత్రాలను తీసుకునే సందర్భంలో ఇంతవరకు గ్రామాలలో తగిన ఫారాలను, అధికారులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా

చేతులెత్తేస్తున్న అధికారులు - చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు

గవిచర్ల, తీగరాజుపల్లి, గాంధీనగర్, తిమ్మాపురం, సంగెం, కుంటపల్లి గ్రామాలలో శుక్రవారం ఆరుగ్యారెంటీల పథకానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలు గ్రామ పంచాయితీల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఇవ్వాలని 27న మండల సభలో చెప్పినా అందుకు విరుద్ధంగా గ్రామపంచాయతీలకు ఈ ఉచిత పథకాలకు సంబంధించిన ఫారాలు పూర్తిస్థాయిలో చేరక పోవడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు మా దగ్గర పత్రాలు లేవని గవిచర్ల, కుంటపల్లి గ్రామం పంచాయతీ కార్యదర్శులు చెప్పడంతో ఎలా దరఖాస్తు చేసేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గవిచర్ల గ్రామం పెద్దది అయినప్పటికీ ఒక్క కౌంటర్ కూడా ఏర్పాటు చేయక పోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రజలకు కూర్చోడానికి కుర్చీలు కూడా లేకుండా ఉండటం వల్ల వరుసలో నిలబడిన వృద్ధులు, మహిళలు, అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామపంచాయతీలో ఫారాలు లేక ప్రజలు వెనుతిరిగి పోతున్నారని, ప్రజలకు ఏ ఇబ్బంది కలకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులను పైఉంది. పథకం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభంలోనే అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ? అని 6 గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసం సడలకుండా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.క

ఓటమి ఎరుగని నాయకుడు సురేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికలు ఏవైనా ఓటమి ఎరుగని నాయకుడు స్వర్గీయ నాగమల్ల సురేష్ అని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నాగమల్ల సురేష్ 3వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ స్వర్గీయ నాగమల్ల సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పోరేషన్ సిబ్బందికి పండ్లు, దుస్తులు పంపిణీ చేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, పిట్టల కుమారస్వామి,పుల్ల రవి, గౌరిశెట్టి కష్ణమూర్తి, బండ రవి, మేకల యుగందర్, పోతరాజు ప్రభాకర్, మేకల మైకేల్, ఇమ్మడి ఎల్లస్వామి, గోడిశాలరవి, శీలం గణేష్, శీలం పెద్దిరాజు, వేల్పుల సంపత్ యాదవ్, కేదాసి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్‌రెడ్డి అన్నారు. మండలంలోని అ నంతసాగర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ బండ అమితాజీవన్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ స్కీంల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్‌రెడ్డి, సర్పంచ్ అమితాజీవన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, తహశీల్దారు చల్ల ప్రసాద్, ఏపీఓ రవిబాబు, మండల వ్యవసాయాధికారి అడ్లూరి అనురాధ చేతుల మీదుగా గ్రామస్తులకు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ స్కీముల దరఖాస్తు పత్రాలను పంపిణీ చేసి పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ విజయలక్ష్మీ, ఏఈవో అనూష, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తంగెళ్లిపల్లి తిరుపతి,ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, కాంగ్రేస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామంచ దయాకర్, బీఆర్ఎస్ నాయకుడు రామంచ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఎండు గంజాయి పట్టివేత

నవతెలంగాణ-పర్వతగిరి

అక్రమంగా ఎండుగంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకులతో మాట్లాడుతూ వరంగల్ ఆర్‌పీఎఫ్ సమాచారం మేరకు టాస్కఫోర్స్ సిబ్బందితో కలిసి మండలంలోని చింతనెక్కొండ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మహారాష్ట్రలోని వాషిం జిల్లా రెవెన్యూ తరాల మంగ్రుల్పిర్ (టి) గ్రామానికి చెందిన శంకర్ అశోక్ పవార్ (26) ఆపి తనిఖీ చేయగా రూ.3 లక్షల విలువ చేసే 12 కిలోల ఎండు గంజాయి లభించిందన్నారు. అశోక్‌ను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఈ తనిఖీలో పర్వతగిరి సిఐ అనుముల శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు పర్వతగిరి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతుబంధు నిధులను విడుదల చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు చెల్లింపు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. అభయహస్తం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుంటూరు పల్లి, తిమ్మాపూర్, చింతలపల్లి వీరనారాయణ పూర్, తదితర గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులు నిర్వహించారు. గుంటూరు పల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో తహశీల్దార్ జగత్ సింగ్ పర్యవేక్షణ లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదిరెడ్డి అశోక,ఉప సర్పంచ్ కృష్ణమూర్తి, హోంగార్డు ఎండి.అక్బర్, కుమారస్వామి, పిసిఏఎస్ ఈ.నర్సింహారెడ్డి, ఏపిఎం ఏ.రవీందర్, ఏఈఓలు రోజా, రాజు, మర్రి రవికుమార్, సుభాష్ రెడ్డి, గుంటూరుపల్లిలో జరిగిన ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకులు హింగే సంతాజీ, గోలి రాజేశ్వరరావు పాల్గోని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలని అన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీ స్కీమ్ లను అమలు చేస్తామని వాగ్దానం చేసిన నేపథ్యంలో ప్రజా పాలన పేరుతో లబ్దిదారుల నుండి ప్రజాలపాలన దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని హన్మకొండ 6 వ డివిజన్ లో కుమారపల్లి మార్కెట్ వాటర్ ట్యాంక్ వద్ద, 8వ డివిజన్ గుడిబండల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాలను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పరభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే, వారి ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వమని, గతంలో మాదిరిగా ఇష్టారాజ్య పరిపాలన కుదరదని ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దస్టికి తీసుకురావాలని, ప్రతి సమస్యపై స్పందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అత్యుత్తమైన సేవలతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పటిష్టవంతంగా అమలు చేసామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అగర్దిది శివాజీ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, ఏదులాపురం లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, నల్ల సత్యనారాయణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.